నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
శుక్రవారం సెప్టెంబర్ 06,2024 www.navatelangana.com

సబ్ స్టేషన్ కోసం స్థలం పరిశీలన

నవతెలంగాణ-మునుగోడు



మండలంలోని కొరటికల్ గ్రామంలో నూతనంగా మంజూరైన సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం గ్రామ సమీపంలోని సర్వేనెంబర్ 476లో పల్లె ప్రకృతి వనం వద్ద ఉన్న స్థలాన్ని గురువారం అధికారులు పరిశీలించారు. ప్రజలతో కలిసి సర్వే చేసి 30 గుంటల భూమికి హద్దులను ఏర్పరిచారు. ఈ సబ్ స్టేషన్ ఏర్పాటుతో రైతులకు, గ్రామస్తులకు విద్యుత్ సమస్యలు తీరనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రామచంద్రం, సర్వేయర్, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల నాయకులు మందుల బీరప్ప తదితరులు ఉన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో జెడ్పీ సీఈఓ తనిఖీ

నవతెలంగాణ-చిట్యాల

స్థానిక ఎంపీడీఓ కార్యాలయాన్ని గురువారం జెడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల కార్యాలయ సిబ్బంది ,ఉపాధి హామీ సిబ్బంది తో సమావేశమై పలు సూచనలు చేశారు. మండలంలోని వట్టిమర్తి గ్రామ పంచాయతీని సందర్శించి అక్కడ పారిశుధ్య పనులు, స్వచ్ఛధనం పచ్చధనంలో మొక్కల రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో జయలక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి ,ఇతర అధికారులు ఉన్నారు.



ఉపాధ్యాయులతోనే ఆణిముత్యాల లాంటి పౌరులు

- పది ఫలితాల్లో జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఉపాధ్యాయులు దేవుళ్లుగా మారాలి, ఉపాధ్యాయులు పట్టుదలతో పని చేస్తే సమాజానికి ఆణిముత్యాల లాంటి పౌరులను తయారు చేయవచ్చు అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ప్రజలను తీర్చిదిద్దేందుకు దేవుడు టీచర్లను సృష్టించాడని పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలోని గుండెగోని మైసయ్య ఫంక్షన్ హాల్లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతోమంది ప్రస్తుతం సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. ఇటీవల కాలంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థలో అనేక మార్పులు కనిపిస్తున్నాయని, కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల కంటే ఉపాధ్యాయుల సంఖ్య ఎక్కువగా ఉన్నదని, ఇలాంటి పరిస్థితులు మారాల్సిన అవసరముందన్నారు. విద్యావ్యవస్థను పటిష్టం చేసేందుకు టీచర్లు తమ సొంత పిల్లలను చదివించినట్లుగానే విద్యార్థులను చదివించాలన్నారు. రానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో నల్గొండ జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచేందుకు జిల్లా ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కవి, రచయిత, రాజ్యసభ సభ్యులు కోదూరి విశ్వవిజయేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థ పట్ల నమ్మకాన్ని కలిగించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులుగా మారాల్సిన అవసరం ఉందన్నారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూర్ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థను కార్పొరేట్ విద్యా వ్యవస్థకు దీటుగా తీర్చిదిద్దాలన్నారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యకు సాధికారత కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు.నకిరేకల్, తుంగతుర్తి శాసనసభ్యులు వేముల వీరేశం, మందుల సామెల్ మాట్లాడుతూ తెలంగాణ విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకువచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలకు తగ్గట్టుగా బోధనా పద్ధతులు మారాల్సిన అవసరముందన్నారు. ఇందుకు ఉపాధ్యాయులు బోధనా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. అంతకుముందు ఉపాధ్యాయులు, భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మంత్రి ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి స్వాగతోపన్యాసం చేసిన ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, టీ పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డీఓ రవి, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బ గోని రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ రూరల్ : ఉపాధ్యాయ దినోత్సవం ను పురస్కరించుకొని మిర్యాలగూడ పట్టణంలోని ఆదిత్య పాఠశాలలో ఘనంగా గురువారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులకు మ్యూజికల్ చైర్, స్లో సైక్లింగ్, సారీ


మిర్యాలగూడరూరల్

ఫోల్డింగ్, కప్ బిల్డింగ్, వాలీబాల్, బుక్ బాలన్స్, పిక్ ద స్టూల్, పాస్ టెడ్డి, క్యాట్ వాక్ వంటి వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. పాఠశాల కరెస్పాండంట్ మారుతీ అమరేందర్ రెడ్డి, సర్వేపల్లి రాధాకృష్ణన్‌ల చిత్ర పటానికి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులు బి.శ్రీనివాసు, అస్రా, జె.వెంకటేశ్వర్లులను ఎంపిక చేసి బహుమతులను ప్రాధానం చేసి, ఉపాధ్యాయులందర్నీ సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బంటు నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ కట్టా అనితవిద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జప్తి వీరప్పగూడెం నందు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురష్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శిరీష మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్, ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, జగదీశ్వర్ రెడ్డి, మాధవి, శ్రీనివాసరెడ్డి, జలరాం, చంద్రకళ, రవి తదితరులు పాల్గొన్నారు.


చండూరు

డాన్ బోస్కో జూనియర్ కళాశాలలో ..వేడుకలు

చండూరు : స్థానిక డాన్ బోస్కో జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులను ఘనంగా సన్మానించారు.కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ రాజేశ్ మాట్లాడుతూ అధ్యాపకులు విద్యార్థులకు విద్యతోపాటు వారి సంపూర్ణ మూర్తిమత్వానికి కావలసిన అన్నిఅంశాలను వారికి నిరంతరం అందిస్తూ వారికి మార్గ దర్శకంగా ఉంటూ దేశానికి ఉత్తమ పౌరులను అందిస్తున్నారన్నారు. .అనంతరం కళాశాల ప్రధాన ఆధ్యాపకులు ఫాదర్ బాలశౌరి రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల్లోని అంతర్గత సామార్థ్యాన్ని , నైపుణ్యాలను వెలికి తీస్తూ వారి ఔనత్యానికి కృషిచేస్తారన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.



సాహితీమేఖల సంస్థ ఆధ్వర్యంలో సన్మానం

చండూరు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు చండూరు సాహితీ మేఖల సంస్థ పక్షాన గురువారం గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించి ఉపాధ్యాయులను సన్మానించారు. మద్దోజు సుధీర్ బాబు వ్యాఖ్యాతగా వ్యవహరించగా, ప్రధానోపాధ్యాయులు ఎడ్ల బిక్షం సభాధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సాహితీ మేఖల ప్రధాన కార్యదర్శి పున్న అంజయ్య మాట్లాడారు. సాహితీ మేఖల ఉపాధ్యక్షులు వనం భోగేశ్వర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం లక్ష రూపాయల విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సాహితీ మేఖల సంస్థ ప్రధాన వ్యవహర్త మంచుకొండ చిన్న బిక్షమయ్య, ప్రధానోపాధ్యాయులు ఎడ్ల బిక్షం ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సన్ షైన్‌లో ...


చండూరు

స్థానిక సన్ షైన్ పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులను సత్కరించి గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ తల్లి తండ్రి తర్వాత స్థానాన్ని పొందినటువంటి గురువులను జీవితాంతం గుర్తుంచుకోవాలని ,వారు చెప్పే మాటలను ఆదేశాలుగా స్వీకరిస్తూ నిజ జీవితంలో వాటిని పాటించడం ద్వారా అత్యంత ఉన్నతమైన స్థానాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ , ప్రిన్సిపల్ రవికాంత్ వైస్ ప్రిన్సిపల్ వినయ్ కుమార్ , లతీష్ పాషా , విద్యార్థులు పాల్గొన్నారు.


మిర్యాలగూడటౌన్

మిర్యాలగూడటౌన్ : పట్టణంలోని విజేత డిగ్రీ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురుపూజోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ధనుంజయ సార్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్ , మహాత్మా గాంధీ యూనివర్సిటీ నల్లగొండ,కామర్స్ ప్రొఫెసర్ డాక్టర్ ఆకుల రవి హాజరయ్యారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ సార్ ధనుంజయ డాక్టర్ ఆకుల రవిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


నకిరేకల్

నకిరేకల్ : విద్యార్థులకు అన్నింటా ఆదర్శంగా ఉంటూ, తరగతి గదిని నిశిత బోధనతో ప్రభావితం చేస్తూ విద్యార్థులను సమున్నత శక్తిశాలురుగా రూపొందించే మహాదార్శనికులు, జాతి నిర్మాతలు ఉపాధ్యాయులని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు. గురువారం కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం విశ్రాంత హిందీ పండితులు బి. సత్తిరెడ్డిని కళాశాల తరఫున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి హరిత, అధ్యాపకులు శ్రీనివాస్, శంకర్, నరసింహ చారి, శివశంకర్, శ్రీను, ఉపేందర్, సతీష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


మర్రిగూడ

మర్రిగూడ : భారతరత్న,విద్యావేత్త,భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలను గురువారం మండలంలోని శివన్నగూడ గ్రామంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ఉపాధ్యాయుడి నుండి భారత రాష్ట్రపతి స్థాయికి ఎదిగి సర్వేపల్లి రాధాకృష్ణన్ ఎంతోమంది ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు రమేష్, నరసింహ ముదిరాజ్, వెంకటేష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రమేష్ పాల్గొన్నారు.


చిట్యాల

చిట్యాల : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించే గురుపూజోత్సవాన్ని బుధవారం చిట్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తో పాటు మండలంలోని పిట్టంపల్లి ,వట్టిమర్తి గ్రామాలలోని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కె కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. వట్టిమర్తి పాఠశాలలో పూర్వ విద్యార్థుల సహకారంతో గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి సిఐ బూరుగు శ్రీనివాస్ మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అండాలు, ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు మేడి హరికృష్ణ ,ఉపాధ్యాయులు మాధవి, మధుమతి, శ్రీనివాస్ ,సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని చిన్నకాపర్తి ఎంపీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు సైదా నాయక్ , ఏపూరి జెడ్పీహెచ్ఎస్ కు చెందిన ఎస్ సబిత , చిన్నకాపర్తి స్కూల్ అసిస్టెంట్ బాలయ్య , గుండ్రంపల్లి స్కూల్ అసిస్టెంట్ ఎస్ వెంకట్రావు, ఎలికట్టే స్కూల్ అసిస్టెంట్ బి ఎన్ చారి, పిట్టంపల్లి యుపిఎస్ చెందిన కరుణాకర్ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికయ్యారు. వారిని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు.

డిండి: మండలం కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలలో గురువారం ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసచారి మాట్లాడుతూ ఉపాధ్యాయు వృత్తి అనేది ప్రపంచానికే రోల్ మోడల్ అని అన్నారు.ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగత ఆహ్వానం, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఏర్పాటు చెప్పారు విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ఈకార్యక్రమంలో పరమేష్, అంజయ్య, సత్యనారాయణ, నాగరాజు, రఘునందన్, జయంతి, జిలాని, అనిత, వినుత, పల్లవి, చెన్నయ్య, రవి, సోమయ్య విజయ్, పిడి రవి, శ్రీను, సందీప్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎంజీయూలో ....



నార్కట్‌పల్లి : మహాత్మాగాంధీ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్, తెలుగు విభాగం సైన్స్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అరుణప్రియ, నరసింహ, ఆనంద్, అనితలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రేమ్ సాగర్ మద్దిలేటి, హైమావతి, జ్యోతి, తిరుమల, ఉపేందర్‌రెడ్డి ,మచ్చందర్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ: గురుపూజోత్సవం సందర్భంగా మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు సుబ్బారావును గురువారం వార్డు కౌన్సిలర్ సాదేఖ ఖాదర్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జేఏసీ కో కన్వీనర్ దాశరాజు జయరాజు, చేగొండి మురళీ యాదవ్, భిక్షం, వీరయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురష్కరించు కొని గురువారం మండలం లోని పెద్దగూడెం, చలకుర్తి, పోతునూరు,పెద్దవూర, ఉట్లపల్లి ,కుంకుడుచెట్టుతండా, పర్వేదుల, బసిరెడ్డి పల్లి, బట్టుగూడెం, తెప్పలమడుగు,పడమటి పూలగూడెం, పొట్టేవాని తండా,గ్రామాల్లోని జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు, పూలమాలలు వేసి ప్రత్యేక జన్మదిన వేడుకలు జరిపి విద్యార్థులకు స్వీట్లు పంపిణి చేశారు.ఈసందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న వ్యాయామ ఉపాధ్యాయులు శోభారాణి,ని ఘన సన్మానం చేశారు. అనంతరం విద్యార్థులు ఆలపించిన పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమం లో ఆయా పాఠాశాల ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

సబ్ సెంటర్లను తనిఖీ చేసిన సూపర్ వైజర్

నవతెలంగాణ-పెద్దవూర

మండలం లోని వెల్మగూడెం,చలకుర్తి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సబ్ సెంటర్లను గురువారం సూపర్ వైజర్ సువర్ణ కుమారి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని వ్యాక్సిన్ నిల్వలు, పలు రికార్డులను తనిఖీ చేశారు. ఆసుపత్రి పరిధిలో



గర్భిణుల వివరాల నమోదు, తదితర విషయాలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా సువర్ణ మాట్లాడుతూ సబ్ సెంటర్ కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల సీజన్ కావడం తో సబ్ సెంటర్లలో రోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వ్యాక్సిన్, టీకాలు ఇవ్వాలని తెలిపారు. ప్రతి రోజు సమయపాటిస్తూ సబ్ సెంటర్లను సజావుగా నడపాలని సూచించారు.డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ జ్వరాలు వస్తున్నందున ఏఎన్ ఎం లు అప్రమాత్తంగా ఉండాలని తెలిపారు.

సంక్షేమ హాస్టళ్లలో పేరుకుపోయిన సమస్యలు

- తక్షణం పరిష్కరించాలి
- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



సమస్యలతో సంక్షేమ హాస్టల్లో పేరుకుపోయాయని, తక్షణమే పరిష్కరించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. కొద్ది రోజుల క్రితం సంక్షేమ హాస్టల్లో సమస్యలపై కేవీపీఎస్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించిన ఆయన గురువారం జిల్లా అదరపు కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టలల్లో వార్డెన్‌ల నిర్వహణ లోపం తీవ్రంగా ఉన్నదని ఆరోపించారు. పరిశుభ్రత పాటించడం లేదని, లైట్లు, ఫ్యాన్లు లేవని నాణ్యమైన ఆహారం అందించడం లేదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెస్ బిల్లులు చెల్లించడం లేదనే సాకుతో మెనూ పాటించడం లేదని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించడం లేదని ఆరోపించారు. మెనూ సవరించాలని డిమాండ్ చేశారు. కనీసం మంచినీటి సౌకర్యం, ప్రహరీ గోడలు కూడా లేని హాస్టల్లు ఉన్నాయని ఆవేదన చెందారు. లైబ్రరీలు పేరుకు మాత్రమే ఉన్నాయని అవి ఏనాడు ఓపెన్ చేసిన దాఖలాలు లేవని అన్నారు. తెరిచి చూస్తే అందులో సరిగా పుస్తకాలు కూడా లేవని పేర్కొన్నారు. డిపార్ట్మెంట్ అటాచ్డ్ హాస్టల్ విద్యార్థులకు ప్యాకెట్ మనీ వెయ్యి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హాస్టల్ వార్డెన్‌లు ఎవరు కూడా విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని, ఒక్కొక్క వార్డెన్ రెండు నుంచి మూడు హాస్టళ్లకు ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్నందున నిర్వహణ సక్రమంగా లేదన్నారు. హాస్టళ్లల్లో ఎక్కువమంది చేరడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ ఎస్సీ, ఎస్టీ, బీసీ అనే కారణంతో కొందరు నిరాకరిస్తున్నారని, అందుబాటులో ఉన్న హాస్టల్లో జాయిన్ కావడానికి కులాన్ని ఆధారంగా అవసరమైన సీట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. కట్టంగూరు ఎస్సీ హాస్టల్ విద్యార్థులు నీళ్ల సంపునుండే తోడుకొని స్నానాలు, బట్టలు ఉతుకే పరిస్థితి ఉందన్నారు. మునుగోడు ఎస్సీ హాస్టలు కూలిపోయే పరిస్థితిలో ఉన్నదని, తక్షణమే మరొక చోటికి మార్చాలని కోరారు. నెలకు ఒకసారి ప్రభుత్వ డాక్టర్లతో విద్యార్థులను చెకప్ చేయించాలని, రాత్రి వాచ్‌మెన్‌లు విద్యార్థులను రిజిస్టర్లో నమోదు చేయకుండా వదిలేస్తున్నారు. గతంలో దీనివలన అనేక ప్రమాదాలు జరిగాయని జరిగాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొండేటి శ్రీను, జిల్లా అధ్యక్షులు రెమినాల పరుశరాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్టు శివకుమార్, గాదె నరసింహ, జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు వంతేపాక కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల మంద పైకి దూసుకెళ్లిన బొలేరో

- 11గొర్లు మృతి

నవతెలంగాణ-పెద్దవూర



గొర్రెల మందపైకి బోలేరో వాహనం దూసుకెళ్లగా 11గొర్లు మృతి చెందిన ఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. పెద్దవూర ఎస్ఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం గురువారం సాయంత్రం 7 గంటల సమయంలో సూర్యాపేట జిల్లా విమాంపేట గ్రామానిమి చెందిన నగిరె గంగరాజు, ఇంకా ఐదుగురు గొర్ల కాపరులు పెద్దవూర మీదుగా పోతునూరుకు తోలుకొని వెళుతుండగా మండలపరిధిలోని సంగారం స్టేజ్ దాటిన తర్వాత కొద్ది దూరంవెళ్లారు. ఇంతలోనే మల్లెపల్లి వైపు నుండి పెద్దవూర వైపు పశువుల లోడ్‌తో వేగంగా వస్తున్న బొలెరో వాహనం గొర్రెల మందను ఢీ కొట్టింది. ఈ సంఘటనలో 11 గొర్రెలు మృతి చెందాయి. ఇంకా చాలా గొర్రెలకు గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో చాలా గొర్లు చనిపోయే అవకాశంకూడా వున్నది.ఈ విషయం తెలుసుకొని ఎస్ఐ వీరబాబు, కానిస్టేబుళ్లు హరిలాల్, రాజు సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. బాధితుల నుండి దరఖాస్తు తీసుకొని కేసు నమోదుచేసినట్లు తెలిపారు.

అక్కలాయిగూడెంలో సమస్యలు తిష్ఠ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని 8వార్డు అయిన అక్కలాయిగూడెంలో సమస్యలు తిష్టవేశాయి. లోవోల్టేజీ సమస్య, సీసీ రోడ్లు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు వచ్చినప్పుడు రహదారి బురదమయంగా మారుతుండడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో సీసీరోడ్లు వేయాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించడంలేదని కాలనీవాసులు వాపోతున్నారు. ఇండ్ల సంఖ్య పెరగడంతో విద్యుత్ సరిపోవడంలేదు. లోవోల్టేజీ సమస్య వేధిస్తున్నది. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి లోవోల్టేజీ సమస్య పరిష్కరించాలని 8వార్డులోని ద్వారకానగర్ కాలనీవాసులు కోరుతున్నారు. జంగాల ఇండ్ల నుండి మేళ్ల దుప్పలపల్లి రోడ్డుకు కనెక్ట్ అయ్యేవిధంగా సీసీరోడ్డు వేయాలని కోరుతున్నారు.

గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-అడవిదేవులపల్లి



మండలకేంద్రంలో గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ,ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లో సంరక్షణ ప్రభుత్వ విద్యను కాపాడుకోవాలని కోరుతూ చేపట్టిన మోటార్ సైకిల్ యాత్ర గురువారం మండల కేంద్రానికి చేరుకొని వివిధ పాఠశాలలను సందర్శించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన మెనూ పాటించకుండా విద్యార్థులకు నాసిరకమైన భోజనం పెడుతున్నారన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమాలు చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కోకన్వీనర్ కావ్య జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర సైదా నాయక్ రమావత్ లక్ష్మణ్ వెంకటేష్ రవీందర్ జిల్లా కమిటీ సభ్యులు జగన్ జగదీష్ వీరన్న సంపత్ సుమాన్ శ్రవణ్ నాయకులు స్పందన పావని సాయి చందు నవీన్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకోవాలి :సీపీఐ(ఎం)

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



వరద బాధితులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శిచెరుకు పెద్దులు కోరారు. గురువారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వర్షాలకు, వరదలకు చనిపోయిన కుటుంబాలకు ఆ పార్టీ మండల కమిటీ తరఫున సంతాపాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరుసగా కురుస్తున్న వర్షాలకు జరిగిన ప్రాణనష్టం, పంటనష్టం, ఆస్తినష్టం అంచనా వేసి తక్షణ వరద సహాయం అందించాలన్నారు.వర్షాల వల్ల ప్రజలు నిరాశ్రయులయ్యారన్నారు. ఉపాధి కోల్పోయిన వ్యవసాయ ఇతర పేద కుటుంబాలకు తక్షణ సాయంగా రూ.50 వేలు,50 కిలోల బియ్యం నిత్యావసరాలు సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వరికి ఎకరానికి రూ.25 వేలు సాయం అందించాలి పత్తి వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.50 వేలు సాయం ఇవ్వాలని కోరారు. మృతిచెందిన వారి కుటుంబాలకు రూ.50లక్షల పరిహారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, మండల కమిటీ సభ్యులు చింతపల్లి బయన్న, దండు రవి కల్లూరి కంఠం మహేశ్వరం, తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- కౌలు రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

అకాల వర్షాల వల్ల చెరువులు, వాగుల కట్టలు తెగి పంట పొలాలకు తీవ్ర నష్టం జరిగినందున రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కౌలు రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం కోరారు. గురువారం హుజూర్ నగర్ పట్టణ పరిధిలో వర్షాలకు దెబ్బతిన్న వరి పొలాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. పొలాల్లో ఇసుక మేటలు, దిబ్బలు ఏర్పడినందున రైతులు వాటిని బాగు చేయాలంటే చాలా ఖర్చు అవుతుందనన్నారు. ప్రభుత్వం పంట నష్టం కింద అందజేస్తామన్న రూ.10వేలు ఏ మాత్రం సరిపోవని ఎకరానికి రూ.50 వేల పరిహారం అందించాలన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 6 వేల ఎకరాల్లో పంటనష్టం జరిగిందని తక్షణమే నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు రేపాకుల వెంకన్న, వీరాస్వామి, వీరబాబు, దేవరం పురుషోత్తంరెడ్డి, వీరారెడ్డి, మాధవరెడ్డి, వద్లాణపు సోములు, ప్రభాకర్‌రెడ్డి ,వీరాస్వామి రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులు కలలను సాకారం చేసుకోవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



విద్యార్థులు చిన్నతనం నుండే కష్టపడి చదివి తాము జీవితంలో కన్న కలలను సాధించుకోవాలని హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు అన్నారు. గురువారం స్థానిక ఎండిఆర్ పాఠశాలలో ఆగస్టు 15వ తేదీన మహా న్యూస్ వారు నిర్వహించిన డిబేట్ కాంపిటీషన్లో విజేత లైనా 30 మంది విద్యార్థులకు ఆయన సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం ప్రిన్సిపాల్ భూపాల్ రెడ్డి మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని దేశభక్తి త్యాగం పరోపకారం నీతి నిజాయితీ విషయాలను జీవితంలో ఎప్పటికీ వదలకూడదు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ నర్సిరెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు యోధుడు మరిపెల్లి వెంకయ్య

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-పెన్‌పహాడ్



తన జీవితాంతం మరిపెల్లి వెంకయ్య కమ్యూనిస్టు యోధుడిగా జీవించారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. మండల పరిధిలోని చీదెళ్ల గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధులు, సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు మరిపెల్లి వెంకయ్య(80) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా ఆయన అంతిమ యాత్ర సీపీఐ(ఎం) చీదెళ్ల గ్రామశాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన సంతాపసభలో మల్లు నాగార్జునరెడ్డి మాట్లాడారు. అనేక పోరాటాలకు త్యాగాలకు నిలయమైన చీదేళ్ల గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టిన మరిపెల్లి వెంకయ్య తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పని చేశారన్నారు. చదువు లేకున్నా పార్టీ నిర్ణయాలను, విధానాలను తూచా తప్పకుండా అమలు చేశారని అన్నారు. శత్రువుల బారి నుండి కమ్యూనిస్టు పార్టీని, కార్యకర్తలను కాపాడడంలో వెంకయ్య చూపిన తెగువ మరువలేనిదన్నారు. భూస్వాములు మరిపెల్లి వెంకయ్యపై అనేక తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించినా అదరకుండా, బెదరకుండా జైలు జీవితాన్ని గడిపారన్నారు. తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన గొప్ప నాయకుడు మరిపెల్లి వెంకయ్య అన్నారు. తన కుటుంబాన్ని మొత్తం కమ్యూనిస్టు పార్టీలో ఉంచడంలో ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. తన పెద్ద బిడ్డకు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం పేరు, తన కుమారుడికి కమ్యూనిస్టు యోధుడు కొండపల్లి సీతారాములు పేర్లు పెట్టాడన్నారు. ఎన్నో ప్రలోభాలకు గురై పార్టీలు మారుతున్న ఈ రోజుల్లో తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి కడదాక కమ్యూనిస్టు యోధుడిగా నిలబడి ఆ గ్రామ ప్రజల మన్నుల చొరగొన్న మంచి వ్యక్తిత్వం కలిగిన మహా నాయకుడు వెంకయ్య అన్నారు. ఈ అంతిమ యాత్రలో ప్రజానాట్యమండలి కళాకారులు పాడిన విప్లవ గేయాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు మడ్డి అంజిబాబు అధ్యక్షతన జరిగగా ఈ సంతాప సభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, జిల్లా కమిటీ సభ్యులు చినపంగ నరసయ్య, సిపిఎం గ్రామ కార్యదర్శి బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, మాజీ సర్పంచ్ గుర్రం గోపాలరెడ్డి, నాయకులు కొండమీది రాములు, జంపాల స్వరాజ్యం, వజ్జ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు విజ్ఞాన భాండాగారాలు

- పుస్తక ప్రదర్శనను ప్రారంభించిన సీఐ చరమందరాజు

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్



పుస్తకాలు విజ్ఞాన భాండాగారాలని ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని హుజూర్ నగర్ సీఐ జి.చరమందరాజు అన్నారు. గురువారం పట్టణంలోని అమరవీరుల భవనంలో ఏర్పాటు చేసిన నవతెలంగాణ పుస్తక ప్రదర్శనను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మానవమనుగడకు అవసరమైన, ఆచరించదగిన, తెలుసుకోవలసిన ఎన్నో రకాల విషయాలను పుస్తకాల ద్వారా నేటితరం తెలుసుకునే అవకాశం అందుబాటులో ఉందన్నారు. గతంలో జరిగిన సంఘటనలు, మహనీయుల జీవిత విషయాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా జరిగిన వివిధ రకాల సంఘటనలతో పాటు శాస్త్ర సాంకేతిక రంగాలకు సంబంధించిన విషయాలను కూడా పుస్తక పఠనం ద్వారా తెలుసుకోవచ్చన్నారు. మారిన కాలానుగుణంగా అందుబాటులోకి వచ్చిన ఇంటర్నెట్ సేవల వల్ల చాలావరకు పుస్తక పఠనానికి సమయం కేటాయించ లేకపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, శీలం శ్రీను, పోసనబోయిన హుస్సేన్, పాశం వెంకట నారాయణ, పి .వెంకటరెడ్డి, మురళి, శీలం వెంకన్న, పంగా వెంకటి, వీరబాబు, పర్వతాలు, తిరుపతయ్య, ఎఎస్సై బలరాం రెడ్డి, నవతెలంగాణ రీజినల్ మేనేజర్ పి.మట్టయ్య, డివిజన్ ఇన్‌చార్జ్ పురుషోత్తం, బుక్ హౌస్ ఇన్‌చార్జ్ రఘువరన్ తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీకగా గణేశ్ ఉత్సవాలు

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్
- పటిష్ఠమైన భద్రత ఏర్పాటు
- జిల్లా స్థాయి శాంతిసంఘ సమావేశంలో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లాలో గణేశ్ ఉత్సవాలు మత సామరస్యానికి ప్రతీకగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.గురువారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో వివిధ మతాల పెద్దలు, గణేశ్ ఉత్సవ కమిటీలు, పౌరులు, ప్రభుత్వ శాఖల అధికారులతో నిర్వహించిన శాంతి సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 7నుండి నిర్వహించనున్న గణేశ్ నవరాత్రి ఉత్సవాలు పర్యావరణ రక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని మట్టి విగ్రహాల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఉత్సవాల నిర్వహణలో ప్లాస్టిక్ ను వినియోగించవద్దని పేర్కొన్నారు. అన్ని విగ్రహాల వద్ద శానిటేషన్ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. గణేశ్ నిమజ్జనం ప్రక్రియ స్థానికంగా జరగాలని, చెరువులు కుంటల్లో విగ్రహాల నిమజ్జనానికి ప్రాధాన్యత ఇవ్వాలని, దూర ప్రాంతాలకు వెళ్లి ప్రమాదాల బారినపడవద్దు అని చేశారు. శోభాయాత్ర సమయంలో అన్ని మతాలవారు ఒకరికొకరు అండగా తోడుగా ఉండాలన్నారు. ఎస్పీ సంప్రీత్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు గణేశ్ ఉత్సవాల సమయంలో ఎలాంటి ఘర్షణలు చోటు చేసుకోకపోవడం చాలా సంతోషకరమైన విషయమని ఈ సంప్రదాయాన్ని కొన సాగించాలని సూచించారు. నవరాత్రి ఉత్సవాలకు పటిష్ఠమైన పోలీసు భద్రత ఉంటుందని, నిమజ్జనం అయ్యే వరకు జిల్లాలో ప్రతి గణేష్ మండపానికి 24 గంటలు భద్రత కల్పిస్తామని పేర్కొన్నారు. మండపాల వద్ద ఫైర్ సేఫ్టీ కోసం నీటి బకెట్స్, ఇసుక బకెట్స్, వంట సోడా అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతాలను, తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ముందుకు వెళతామన్నారు. ఈ సమావేశంలో పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాల నుండి మతాల పెద్దలు హఫీజ్ కలీల్, మజహర్, రుకుముద్దిన్, అబ్దుల్లా, జలీల్, జాని, నన్నే సాబ్, అంజాద్ అలీ,ఇస్రాల్, ఉత్సవ కమిటీ వారు రుక్మారావు, చకిలం రాజేశ్వర్ రావు, రమేష్, కక్కిరెని శ్రీనివాస్, పౌరులతో పాటు అదనపు ఎస్పి నాగేశ్వరరావు,డిఎస్పీ లు, ఆర్డీవో, సిఐ లు ఎస్సైలు, విద్యుత్ శాఖ, రెవెన్యూ, మున్సిపల్, ఫైర్, ఫిషరీస్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు మంచిగా చదివి కళాశాలకు పేరుతేవాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ రాములు
- నూతన జూనియర్ కళాశాలలో క్లాసులు ప్రారంభం

నవతెలంగాణ-తిరుమలగిరి



విద్యార్థులు మంచిగా చదవాలని కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ రాములు అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం తరగతులు ప్రారంభించారు. ఈ ఆమెతోపాటు కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్ హాజరై రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ తిరుమలగిరిలో 30 ఏండ్ల జూనియర్ కళాశాల కల నెరవేరిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. కళాశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. హై స్కూల్ ప్రిన్సిపల్ దామెర శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ రాజా మోహన్ రావు మాట్లాడుతూ జూనియర్ కళాశాలను పట్టుబట్టి తీసుకొచ్చిన శాసనసభ్యులు మందుల సామేలుకు ,ఈ ప్రాంత నాయకులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా నూతనంగా ఏర్పడిన ఈ కళాశాలలో ప్రిన్సిపల్ గా చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. కళాశాల ఏర్పాటుకు పర్మిషన్ కొద్దిగా ఆలస్యంగా వచ్చిన తరగతుల నిర్వహణకు నాలుగు గ్రూపులలో కలిపి 35 అడ్మిషన్లు వచ్చినాయన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నాటికి ఈ కళాశాలలో అవలీలగా 200 అడ్మిషన్లు వస్తాయన్నారు. విద్యార్థులకు మంచి బోధన ఇచ్చి తిరుమలగిరి జూనియర్ కళాశాలను మంచి స్థాయికి తీసుకొచ్చేలా శక్తి వంచన లేకుండా బాధ్యతలు నిర్వర్తిస్తామన్నారు. అనంతరం కార్యక్రమానికి అతిథులుగా వచ్చిన నాయకులు ప్రిన్సిపాళ్లను, అధ్యాపకులను శాలువాలతో సన్మానించారు. బాల్తే శ్రీనివాస్ ఆంగ్ల అధ్యాపకుడు తరగతిని ప్రారంభించి బోధించాడు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంకరి జనార్ధన్,శాగంటి రాములు, కందుకూరి అంబేద్కర్, ధరావత్ జుమ్మిలాల్, రాపాక సోమేశ్, నాయిని కృష్ణ, బోండ్ల వంశి, గాదరబోయిన లింగయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్, తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గురువు స్థానం అత్యంత విశిష్టమైనది

నవతెలంగాణ-తుంగతుర్తి



భారతీయ సంస్కృతిలో గురువు స్థానం అత్యంత విశిష్టమైనదని,సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని శ్రీవిద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ చేపూరి కృష్ణయ్య అన్నారు. గురువారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మల్లయ్య,డైరెక్టర్ వెంకటగోపాల్, నజీరుద్దీన్ ఉపాధ్యాయ బృందం అంబటి రమేష్,లింగమూర్తి, సురేష్, ఈరోజీ, సరిత, స్వప్న, మున్ని, ఉమ, అనిత, సునీత, రాధ, ఉమ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను గురువారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ గురువులకు శాలువాలతో సన్మానం చేసి పుష్పగుచం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి రాములునాయక్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణం కోసం సమీక్షా సమావేశం



నవతెలంగాణ-మునగాల

తాడ్వాయి గురప్ప వాగుపై ఫార్మేషన్ రోడ్డు ఏర్పాటు కోసం గురువారం తహసీల్దార్ కార్యాల యంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వలిగొండ అంజనేయులు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు తాడ్వాయి గురప్ప వాగుపై నిర్మించిన ఫార్మేషన్ రోడ్డు నీటి ప్రవాహానికి కోట్టకుపోయిందన్నారు. సమాచారం తెలుసుకున్న కోదాడ ఎమ్మెల్యే యన్ పద్మావతిరెడ్డి గురప్ప వాగును పరిశీలించారని తెలిపారు. ఈ సందర్భంగా వెంటనే రోడ్డు పనులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఎ మ్మెల్యే ఆదేశాల మేరకు ఎంపిడి ఓ రమేష్ దీన్ దయాళ్, అర్ అండ్ బి, పిఆర్ ఎఈ, విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి తదుపరి చర్యలు గురించిచర్చించినట్లు చెప్పారు.

బైకులు,చైన్ స్నాచింగ్ దొంగల అరెస్టు

నవతెలంగాణ-తిరుమలగిరి



బైకులు, చైన్‌స్నాచింగ్‌కు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను అరెస్టు చేసినట్టు ఎస్సై సురేశ్ తెలిపారు. గురువారం స్థానికంగా ఆయన విలేకర్లకు వివరాలు వెల్లడించారు. జిల్లాలోని తిరుమలగిరి, సూర్యాపేట, తొర్రూర్, జనగాం, ఆత్మకూరు (ఎస్), కేతపల్లి తదితర మండలాల్లో బైక్ చోరీలు, చైన్ స్నాచింగ్ లకు పాల్పడుతున్న ఇద్దర్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారి నుండి నుండి 5 .5 లక్షల విలువైన 3.7 తులాల బంగారం, 13 బైక్ లను స్వాధీనం చేసుకున్నారు. వారిపై 28 కేసులు ఉన్నట్టు తెలిపారు.

జిల్లాలో 18,696 ఎకరాల్లో వరి పంట నష్టం

- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి

నవతెలంగాణ-తుంగతుర్తి

జిల్లాలో 18 వేలలా696 ఎకరాల్లో వరి పంటకు తీవ్ర నష్టం ఏర్పడిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని పలు పెస్టిసైడ్ దుకాణాలను తనిఖీ చేసి మాట్లాడారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతుల వివరాలను సంబంధిత వ్యవసాయ అధికారులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా వరి సాగు సాధారణ విస్తీర్ణం 4 లక్షల 90 వేల ఎకరాలకు గాను,4 లక్షలా 2వేల ఎకరాల్లో వరి సాగు జరుగుతుందని,పత్తి 90 వేల ఎకరాలకు గాను 70వేల ఎకరాల్లో పత్తి సాగు జరుగుతున్నట్టు తెలిపారు. కురిసిన వర్షాలతో 18,696 ఎకరాల్లో వరి, 3500 ఎకరాల్లో పత్తి,38 ఎకరాల్లో కంది,460 ఎకరాల్లో మిర్చి పంట నష్టపోగా,అందులో 11,950 ఎకరాల్లో ఇసుక మేట వేసినట్లు ప్రాథమిక అంచనా వేసినట్లు తెలిపారు. వారం రోజుల్లో వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో నష్టపోయిన ప్రతి రైతు వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందించనున్నట్లు తెలిపారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10 వేలు,ఇసుక మేటకు ఎకరానికి రూ.50 వేలు ప్రభుత్వ నష్టపరిహారం అందించేందుకు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాల్లో ఎక్కువగా నష్టం వాటిల్లిందని తెలిపారు. నష్టపోయిన రైతుల బ్యాంకు ఖాతాలో నష్టపరిహారం జమ కానున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా రుణమాఫీ విషయంలో రైతులు ఎవరు కూడా అధైర్యపడవద్దని, రుణమాఫీ కానీ రైతుల వివరాలను మండల వ్యవసాయ అధికారులు సేకరించి వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి ప్రభుత్వానికి పంపించనున్నట్లు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని ఫెర్టిలైజర్స్, ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి బాలకృష్ణ, వివిధ గ్రామాల ఏఈవోలు,రైతులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం... డయల్ యువర్ చైర్మెన్

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా మున్సిపల్ కార్యాలయంలో డయల్ యువర్ చైర్మెన్ అనే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు, సంబంధిత విభాగాల అధికారులు హాజరయ్యారు. ఈ ప్రోగ్రామ్‌లో వివిధ వార్డుల నుండి పలువులు ప్రజలు పారిశుధ్యంపై, మంచినీటి సమస్య పైన, కోతులు, కుక్కల బెడద వాటి నివారణ చర్యల గురించి, సీసీ రోడ్ల గురించి, పలు ఇతర సమస్యల గురించి వాటి పరిష్కాల గురించి అడిగారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రజలనుండి వచ్చిన సమస్యల పైన సంబంధిత అధికారులకు, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా ప్రతి సోమవారం " డయల్ యువర్ చైర్మెన్ కార్యక్రమం ఉంటుందని, స్థానిక ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ అధికారులు శానిటరీ ఇన్స్పెక్టర్ ఏ.లక్ష్మణ్, కార్యాలయ సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు. డయల్ చేయవలసిన నెంబర్లు 9885035904, 9704093797, 9963736687, 9666458811, 9502910779, 9959386841.

శ్రీనిధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నూతనకల్

మహిళలు ఆర్థిక అభివృద్ధి పొందడం కోసం సమభావన సంఘం ద్వారా ఇచ్చే శ్రీనిధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం కరుణాకర్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలు సమభావన సంఘం గ్రూపులలో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి వడ్డీ రాయితీని పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీసీ ముత్తయ్య వీవో లు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఓటర్ల జాబితా పరిశీలన

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లోనూ కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం గ్రామపంచాయతీ ఓటర్ జాబితా వార్డుల వారీగా గ్రామపంచాయతీ కార్యాలయం ప్రకటన బోర్డులో అంటించడం జరుగుతుందని, మండల అభివృద్ధి అధికారి లాజర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తప్పు ఒప్పులు ఏమైనా ఉంటే..వార్డులలో క్రమ సంఖ్య వారిగా ఓటరు కుటుంబ సభ్యులు లేనియెడల ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని పేర్కొన్నారు.

అనుమతుల్లేకుండా క్లినిక్‌లు నిర్వహిస్తే కఠిన చర్యలు

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో ఎవరైనా అనుమతులు, అర్హతలు లేకుండా ఆస్పత్రులు నిర్వహించినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం హెచ్చరించారు. గురువారం స్థానిక సత్యనారాయణ క్లినిక్ నిబంధనలు ఉల్లంఘించి నిర్వహిస్తున్నందున సీజ్ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. గతంలో క్లినిక్ రిజిస్ట్రేషన్ రద్దు చేయడం జరిగిందని అయినప్పటికీని రిజిస్ట్రేషన్ లేకుండా, అర్హత లేకుండా నిర్వహిస్తున్నందుకు తనిఖీ చేసి సీజ్ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ జి చంద్రశేఖర్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ అనిత రాణి, గణాంక అధికారి పి వీరయ్య, ఇన్చార్జిడెప్యూటీ డేమో మనోహరా రాణి పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలను పెట్టి పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

- మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్

నవతెలంగాణ-సూర్యాపేట

పర్యావరణ పరిరక్షణను కాపాడి మట్టి విగ్రహాన్ని పూజించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉచిత గణేష్ మట్టి విగ్రహాలను పంపిణీ చేసి మాట్లాడారు. కెమికల్‌తో చేసిన గణేష్ విగ్రహాలను పెట్టడం వలన వాతావరణం కాలుష్యం అవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పక మట్టి విగ్రహాలను పూజిస్తే కాలుష్యం జరగకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ పుట్ట కిషోర్, వార్డు కౌన్సిలర్లు, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు పల్లె వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్



భారీ వర్షాల మూలంగా మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో నల్లచెరువును పరిశీలించి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోవర్షాల మూలంగా మేటలు వేసిన పంట పొలలను సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు రోజులుగా భారీ వర్షాలు రావడంతో మండలంలోని అనేక గ్రామాల్లో సుమారు వెయ్యి ఎకరాల్లో పంట నష్టపో యారన్నారు. ఎకరాకు రూ.20 వేల నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షుడు శీలం శ్రీను, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల మురళి, మండల కమిటీ సభ్యుడు చందాల బిక్షం, టౌన్ నాయకులు, పాశ వెంకట్‌నారాయణ, పాశం వీరబాబు, చింతకాయల పర్వతాలు, పంగ వెంకటి, శీల వెంకన్న పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బీజేపీ మండల అధ్యక్షులు వేల్పుల బంగారాజు గురువారం ఒక ప్రకటనలో కోరారు. భారీ వర్షాల మూలంగా వివిధ గ్రామాలలో వందలాది ఎకరాలలో వరి పంట నీట మునిగిందని, గ్రామాలలో ఇల్లు కూలిపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న ప్రజలను ఆదుకోవాలని కోరారు.

సమస్యల వలయంలో నెమలిపురి కాలనీ





నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని ద్వారకుంట గ్రామసమీపంలోఉన్న పులిచింతల పునరావాస కేంద్రం నెమలిపురి కాలనీ సమస్యల సంద్రంలో కొట్టుమిట్టాడుతోంది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు బయటకు రావడానికి భయపడుతున్నారు. గ్రామంలో ఇండ్ల మధ్యలో కాళీ ప్రదేశాలలో వర్షపు నీరు నిలవడంతో గ్రామస్తులు విష జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని తెలుపుతున్నారు. గ్రామంలో వీధిలైట్లు కూడా సరిగా ఎలగడం లేదని, డ్రైనేజీ వ్యవస్థ కూడా అస్తవ్యస్తంగా తయారైందని తెలుపుతున్నారు. దీంతో దోమలతో అల్లాడు తున్నామన్నారు. దోమల నివారణకు కనీస చర్యలు తీసుకోవడం లేదని. దోమల మందు పిచికారి కూడా చేయడం లేదని తెలుపుతున్నారు. బుధవారం కురిసిన వర్షానికి గ్రామంలో విద్యుత్ కూడా లేకుండా చీకటిలోని మగ్గినట్లు తెలిపారు. దొరకుంట గ్రామానికి ఆమ్లెట్ గ్రామం పునరావాస కేంద్రంగా నెమలిపురి కాలనీ ఉండటంవల్ల అధికారులు పట్టించుకోవడం లేదు. ద్వారకుంట గ్రామం నుండి నెమలిపురి కాలనీ కి వెళ్లే రహదారి కూడా గుంతల మయంగా మారింది అని తెలుపుతున్నారు. గ్రామంలో గురుకుల పాఠశాల ఉండడం వలన పాఠశాలకు విద్యార్థులు తల్లిదండ్రులు ఈ రహదారి గుండా వెళ్లడానికి అనేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. అధికారులు స్పందించి నెమలిపురి కాలనీ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

గ్రామానికి వెళ్లి పరిశీలిస్తాను: కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు

పంచాయతీలకు నిధులు లేకపోవడంతో సిబ్బందికి కూడా జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొన్నది. నెమలిపురి కాలనీలో ఉన్న డ్రైనేజీలు తీయాలి అంటే జెసిబి ద్వారా తీసేలా కట్టారు అని తెలిపారు. గ్రామస్తులు ఫిర్యాదు చేశారని దీనిపై నేడు గ్రామానికి వెళ్లి పరిశీలిస్తానని తెలిపారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని లింగాల గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు దొంగరి గోపికృష్ణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో విద్య బోధిస్తున్న ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. అంతకుముందు దేశ రెండవ రాష్ట్రపతి, భారతరత్న సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గోపికృష్ణ మాట్లాడుతూ అన్ని వృత్తులలో ఉపాధ్యాయ వృత్తి అత్యంత గౌరవనీయ వృత్తిగా ఎంచబడుతుందని, తాము కరిగిపోతూ ఎందరో జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఉపాధ్యాయులను సన్మానించడం ఆనందంగా ఉందని అన్నారు. సన్మానం పొందిన వారిలో పాఠశాల ప్రనోపాధ్యాయులు వి యుగంధర్, కోటేశ్వరరావు, గోవింద్, ఉపాధ్యాయులు ఎండి జమాల్ షరీఫ్, ఖాసీం, సైదా, మాధురి, భవాని, శివశంకర్, ఉండగా కార్యక్రమంలో విద్యార్థులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శుక్రవారం | సెప్టెంబర్ 06, 2024 | www.navatelangana.com

గురుకులాన్ని వలిగొండకు మార్చాలని ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ-వలిగొండ

ఎస్సీ బాలికల గురుకులాన్ని వలిగొండకు మార్చాలని ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ వలిగొండ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల వద్ద పెండింగ్లో ఉన్న రిక్వెస్ట్ బస్టాండ్ పూర్తిస్థాయిలో నిర్మాణం చేయాలన్నారు. కళాశాల వద్ద బస్టాండ్ నిర్మాణం కాక బస్సుల ఆక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వలిగొండ మండలం పేరుతో బీబీనగర్లో కొనసాగుతున్న ఎస్సీ బాలికల గురుకులం వలిగొండకు మార్చి సొంత భవన నిర్మాణం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మైసొల్ల నరేందర్ ఏసోబు వేముల లక్ష్మణ్ పాల్గొన్నారు.

త్రిపుర గవర్నర్‌కు స్వాగతం

నవతెలంగాణ-భువనగిరి



సూర్యాపేట జిల్లా తిరుమలగిరి పర్యటనలో భాగంగా మార్గమధ్యంలో భువనగిరిలోని న్యూవివేరా హెూటల్ వద్ద త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డికి గురువారం బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, పోతాంశెట్టి రవీందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, కౌన్సిలర్ జనగాం నరసింహ చారి, పట్టణ ప్రధాన కార్యదర్శి రత్నపురం శ్రీశైలం, భువనగిరి మండల అధ్యక్షులు చీర్క సురేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగు వినోద్, బిజేవైఎం పట్టణ అధ్యక్షులు కానుకుంట్ల రమేష్ కోటి పాల్గొన్నారు.

నేతలకు.. గణపతి చందాల గుబులు

- త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో.. సర్పంచ్ అభ్యర్థుల జేబులకు చిల్లు
- ఇప్పటికే నవరాత్రి ఉత్సవాలకు మండపాలు ముస్తాబు

నవతెలంగాణ-బొమ్మలరామారం

గణపతి నవరాత్రి ఉత్సవాలకు వేళయింది. రేపటినుండి ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా మరో రెండు మూడు నెలల్లో సర్పంచ్ ఎలక్షన్లు ఉండడంతో గతం కన్నా ఈసారి పెద్ద సంఖ్యలో వినాయక మండపాలు ఏర్పాటు చేసే అవకాశాలున్నాయి. రానున్న సర్పంచ్ ఎన్నికల్లో టికెట్‌పై కన్నేసిన నాయకులు గణేష్ ఉత్సవాలకు, ఓ అడుగు ముందే ఉన్నారు. వినాయకుని తేవడానికి లేదా నిమర్జనానికి ఎంతో కొంత జేబుల నుండి తీయక తప్పడం లేదు. మాజీ సర్పంచులు, కొత్త అభ్యర్థులు, ఆశావాహులు వినాయక విగ్రహాల ఏర్పాటుకు యువజన సంఘాలకు, ఉత్సవ నిర్వాహకులకు ఉదారంగా చందాలు ఇవ్వనుండడంతో నవరాత్రి ఉత్సవాల్లో మరింత సందడి చేయనున్నారు. మండలంలో 34 గ్రామపంచాయతీలకు గాను 2023 సంవత్సరంలో 150 విగ్రహాల వరకు ఏర్పాటు చేశారు. ఈసారి ఎన్నికల సీజన్ నేపథ్యంలో సంఖ్య మరింత పెరిగే అవకాశముంది.



పెరిగిన ధరలు..

వినాయక విగ్రహాల తయారీ ముడి సరుకులు ధరలు పెరిగాయి. దీంతో విగ్రహాలు ధరలు గతేడాది కన్నా 15 నుంచి 20 శాతం పెంచారు. అరుడుగులు ఆపై ఎత్తు ఉన్న విగ్రహాల ధరలకు రూ.8,500 నుంచి రూ.10వేలకు పైగా ధర పలుకుతోంది.

నిబంధనలు

గణేశ్ ఉత్సవ మండపాలు ఏర్పాటుకు పోలీసుల అనుమతి తీసుకోవాలి. లేకుంటే నిబంధనల ఉల్లంఘన కింద పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. గ్రామపంచాయతీ, అగ్నిమాపక, విద్యుత్ శాఖల,నుంచి ముందుగా పొందిన అనుమతి పత్రాలు (ఎనోఓసి) తో పాటు పూర్తి వివరాలను దరఖాస్తుతో జత చేయాలి.మండపాల వల్ల గ్రామీణ ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా నిర్వహకులు జాగ్రత్తలు పాటించాలి.ఇరుకు విధులు, రద్దీ ప్రాంతలు, మూలమలుపుల్లో మండపాలు ఏర్పాటు చేయరాదు.ఊరేగిపులు నిర్వహించే పక్షంలో పోలీసుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలి.మండపాలు వద్ద లౌడ్ స్పీకర్లు,డీజేలు పెట్టి శబ్దకాలుష్యానికి పాల్పడిరాదు.లౌడ్ స్పీకర్లు ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు బంద్ చేయాలి.విగ్రహాల ఊరేగిపులు సమయంలో ఇతర కులాల,మతాలకు వ్యతిరేకంగా ఎలాంటి నినాదాలు. ప్రసంగాలు, ప్రకటనలు చేయరాదు. బాణాసంచా పేల్చోండ్, కర్రలు, ఆయుధాలు ఉపయోగించొద్దు.

నిబంధనలు పాటించాలి: ఎస్సై బుగ్గ శ్రీశైలం బొమ్మలరామరం

గణేశ్ మండపాల నిర్వహకులు నిబంధనలు పాటించాలి.మీ సేవ లేదా మొబైల్ లో వస్తున్న లింక్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.మండపాలు వద్ద భక్తితో మెలగాలి, ఇతర కర్యకలాపాలకు దూరంగా ఉండాలి.



బునాదిగాని కాల్వకు నిధులు మంజూరు చేయాలి

- మూసీ విషపు నీటికి బదులు గోదావరి జలాలు అందించాలి
- సెప్టెంబర్ 10, 11 తేదీలలో సీపీఐ(ఎం) బైక్ ర్యాలీ
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ పిలుపు

నవతెలంగాణ-భువనగిరి

దశాబ్దాలుగా పాలకుల నిర్లక్ష్యానికి బునాదిగాని కాలువ నిదర్శనంగా నిలుస్తున్న నేపథ్యంలో కాలువకు నిధులు వెంటనే మంజూరు చేసి మూసీ విషపు నీటికి బదులు గోదావరి జలాలు అందించాలని సెప్టెంబర్ 10, 11 తేదీలలో అడ్డగూడూరు నుండి జిల్లా కలెక్టరేట్ వరకు జరిగే సీపీఐ(ఎం) బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. గురువారం స్థానిక సుందరయ్య భవనంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీబీనగర్ మండలం మక్తానంతారం నుండి అడ్డగూడూరు మండలం ధర్మారం వరకు 98.64 కిలోమీటర్ల కాలువ తీయాల్సి ఉండగా కేవలం 34 కిలోమీటర్లు మాత్రమే కాల్వపనులు జరిగాయన్నారు. ఈ పనులు భూసేకరణ జరిగిన చోట అక్కడక్కడ మాత్రమే జరిగినయన్నారు. కాలువ పరిధిలో 259 కల్వర్టులు, బ్రిడ్జిలు అవసరం ఉంటే కేవలం 33 మాత్రమే నిర్మించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏండ్లు గడుస్తున్నా కేవలం రూ.33 కోట్ల పని మాత్రమే జరిగిందని కాలువ పూర్తి చేసేందుకు రూ. 250 కోట్లతో ప్రతిపాదన ఉంటే ఉన్నటువంటి ప్రతిపాదనను తుంగలో తొక్కి నామమాత్రపు నిధులు కేటాయించడం ఏమిటని వారు ప్రశ్నించారు. బునాదిగాని కాల్వకు నిధులు కేటాయించి పూర్తి చేసి దీని పరిధిలో ఉన్న 50 చెరువులను నింపడం ద్వారా 6000 ఎకరాలకు పైగా 18 డిస్ట్రిబ్యూటర్ల ద్వారా 12 వేల ఎకరాలు పాత కాలువలను మరమ్మత్తు చేస్తే మరో రెండు వేల ఎకరాలు భూగర్భ జలాల ద్వారా మొత్తం 25 వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉన్నదన్నారు. బునాదికాని కాల్వ పూర్తి కోసం గోదావరి జలాల సాధన కోసం అడ్డగూడూరు మోత్కూరు ఆత్మకూరు మోటకొండూరు వలిగొండ బీబీనగర్ భువనగిరి మండలాల్లో సెప్టెంబర్ 10,11 తేదీలలో జరిగే మోటార్ సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని వారు కోరారు. వీరితోపాటు రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్ నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, లావుడియా రాజు, వల్లబుదాసు రాంబాబు పాల్గొన్నారు.

ఎకరాకు రూ.50 వేల నష్ట పరిహారం ఇవ్వాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్



నవతెలంగాణ-ఆలేరుటౌన్

భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50వేల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించాలని, తక్షణ సహాయం ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్ అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో గురువారం, మండల పార్టీ సమావేశం సూదగాని సత రాజయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశనికి ఆయన హాజరై మాట్లాడారు. జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పత్తి, వరి వాణిజ్య పంటలకు తీవ్రంగా నష్టం వాటిల్లిందన్నారు. వ్యవసాయ అధికారులు పంట నష్టం అంచనావేసి బాధిత రైతులకు సంబంధించిన వివరాలను నమోదు చేయాలని కోరారు. ఆలేరు పెద్ద వాగు బ్రిడ్జిని వెడల్పు చేయాలన్నారు. కొత్త రేషన్ కార్డులను ఇవ్వాలని, అలాగే పెండింగ్లో ఉన్నటువంటి ధరణి భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు జూకంటి పౌలు, నల్లమాస తులసయ్య, పిక్క గణేష్, కేతావత్ రాములు నాయక్ పాల్గొన్నారు.

ఎస్సీ మోర్చా హైదరాబాద్ ఇన్‌చార్జిగా మొగులయ్య

నవతెలంగాణ-రామన్నపేట



భారతీయ జనతా ఎస్సీ మోర్చా హైదరాబాద్ భాగ్యనగర్ ఇన్‌చార్జిగా రామన్నపేట పట్టణానికి చెందిన ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్యను నియమిస్తూ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తన నియామకానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డికి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ కి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. బిజెపి జిల్లా పదాధికారిగా, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నానని తెలిపారు.



లైంగికదాడి నిందితులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కలకత్తాలో మహిళా ట్రైనీ డాక్టర్‌పై లైంగికదాడి, హత్యకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని, ప్రగతిశీల మహిళా సంఘం(పీఓడబ్ల్యూ) రాష్ట్ర కార్యదర్శి ఆర్ సీత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలకత్తా కెజికార్ హాస్పిటల్ ట్రైనీ డాక్టర్‌పై దారుణానికి ఒడిగట్టిన దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో ఐఎఫ్‌టియు, పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.సీత మాట్లాడుతూ దేశ రాజధాని నుండి మారుమూల గ్రామం వరకు స్త్రీకి ఎక్కడా రక్షణ లేదనీ, నాగరిక సమాజంలో ఉన్నప్పటికీ, రోగులకు ప్రాణాలు పోస్తున్న డాక్టర్‌పై ఇంత ఘోరానికి ఒడిగట్టడం ఆటవికచర్య అని అన్నారు. డాక్టర్ అభయపై 15 మంది అత్యాచారం చేసి చంపేస్తే ఎవరో ఒకర్ని దోషిగా చూపి ఈ ఘటనలో ఉన్న అసలు నిందితులను తప్పించే ప్రయత్నం మమత ప్రభుత్వం చేస్తుందనీ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్,ఏ.ఎస్.ఎం మంద జయమ్మ, ప్రగతిశీల మహిళ సంఘం(పీ ఓ డబ్ల్యూ)జిల్లా ఉపాధ్యక్షులు పద్మ శశిరేఖ,జిల్లా సహాయ కార్యదర్శి తమ్మడి మాధవి, జిల్లా నాయకురాలు తమ్మడి ఉమ, కుర్రి లలిత, ఆశా వర్కర్ బేతి లక్ష్మీ, కడకంచి పద్మ దార సుగుణ, కడకంచి సత్తెమ్మ,విద్యగిరి పద్మ,నోముల ఐలమ్మ,పద్మ సింధు,భవాని,సుస్మిత,అనిత, సుజాత, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన ఆవనగంటి గోపాల్ అనారోగ్యంతో మృతి చెందగా.. మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిమ్మాపురం మహేందర్ రెడ్డి గోపాల్ చిత్రపటానికి నివాళులర్పించి, పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గురువారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్లంకి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిటిపాముల పెద్దులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్ల సురేందర్ రెడ్డి, నకిరే కంటి రవీందర్, కర్రే రమేష్, ఎడ్ల సంజీవరెడ్డి, తాటిపాముల కిరణ్, సాగార్ల సైదులు, అవనగంటి హరీష్, అవనగంటి మల్లేష్, నకిరేకంటి గణేష్, పొంచబోయిన మల్లేష్ పాల్గొన్నారు.

దిలీప్ అరెస్టు.. కాంగ్రెస్ ఆగడాలకు పరాకాష్ట

నవతెలంగాణ-మోత్కూర్

తెలంగాణ డిజిటల్ డైరెక్టర్ కొణతందిలీప్‌ను అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ఆగడాలకు పరాకాష్ట అని కొణతం యాకుబ్ రెడ్డి అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ చేసేతప్పిదాలను వేలెత్తిచూపితే అరెస్ట్ చేస్తారా అని విమర్శించారు. ఇలాంటి చిల్లరరాజకీయాలు చేసి మీ పతనం మీరే కోరితెచ్చుకుంటున్నారని దిలీప్ ఎం తప్పుచేశాడో తెలుపకుండా అరెస్ట్ చేయడం ఏమిటన్నారు. నియంతలాప్రవర్తించిన పెద్ద పెద్ద దేశాదినేతలే కలగర్భంలో కలిసిపోయారని వాళ్లకు పట్టినగతే రేవంత్ కు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టడం ఖాయమన్నారు.

ప్రభుత్వాస్పత్రి ముందు నిరసన

- డెంగ్యూ టెస్టులు చేయాలని వేడుకోలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు వ్యవసాయ కార్మిక ఊపు పవన్ సంఘంలో డెంగ్యూ వ్యాధి టెస్టులు చేయాలని కోరుతూ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆస్పత్రి ముందు గురువారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెంగ్యూ వ్యాధికి సంబంధించింది ఎలాంటి టెస్టులు చేయకుండా బయటికి రాస్తున్నారని ఆరోపించారు. దీంతోపాటు అన్ని పరీక్షలు కేంద్రం ఎలాంటి టెస్టులు కూడా చేయడం లేదని, అందుకే డెంగ్యూ వ్యాధి వంటి రోగాలతో అనేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. అన్నిరకాల జబ్బులు టెస్టులు చేయలేకపోవడం మందులు కూడా లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి, లక్షలు పెట్టినా కూడా ప్రాణాలు కాపాడలేక పోతున్నారని అన్నారు. ఖాళీ గా ఉన్న డాక్టర్ పోస్టులను సిబ్బందిని నియమించి అన్ని రకాల మందులు అందించాలని కోరారు. ఇటీవల భీమగాని సునీత ఆసుపత్రికి వచ్చి హైదరాబాద్‌కు రిఫర్ చేయడంతో సకాలంలో సరైన వైద్యం అందుకే చనిపోయిందని ఆరోపించారు. విష జరాలు నిర్మూలనకు ప్రతి గ్రామంలో హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, ప్రతి కుటుంబాన్ని సర్వే చేయాలని, అన్ని రకాల టెస్టులు చేసే విధంగా హెల్త్ క్యాంపు నిర్వహించాలని సూచించారు. 30 పడకలను ఆస్పత్రిని 15 పడకలు చేసి సిబ్బందిని కూడా తగ్గించడం జరిగిందని, జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ గా డాక్టర్ కుడుదుల నగేష్ 50 పడకల ఆసుపత్రి కోసం నియమించాలని తీర్మానం చేసి పంపిన ఇంతవరకు ఆ 30 పడకల ఆసుపత్రి 15 పడకలకు ఆసుపత్రి మార్చారని, పర్మెంటు డాక్టర్లను పరిమెంటు నర్సులను ఏర్పాటు చేయాలని ఈ హాస్పిటల్ ని 100 పడకల హాస్పిటల్ గా చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ విప్పు, ఎమ్మెల్యే బీర్లా ఐలయ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల ఆసుపత్రిగా మార్చాలన్నారు. ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ స్వప్న రాథోడ్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొమ్మకంటి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు గుగులోతు రమేష్, మాటూరు జానమ్మ , గొల్లపల్లి యాదవ్ ,ఎర్ర అనిల్, మా లోతు విజయ్, కమలమ్మ, పాలేటి నరసింహ, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

గోదావరి, కృష్ణా జలాల సాధనకు 13న సదస్సు



- జయప్రదం చేయాలని మూసీ ప్రక్షాళన గోదావరి, కృష్ణ జలాల సాధన వేదిక కమిటీ పిలుపు

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

మూసీ జల కాలుష్యాన్ని నివారించి, ప్రక్షాళన చేసి గోదావరి, కృష్ణా జలాల అందించాలని, పిల్లాయిపల్లి కాలువను పూర్తి స్థాయిలో పూర్తి చేయాలని కోరుతూ ఈనెల13 వ తేదీన భూదాన్ పోచంపల్లి పట్టణంలోని జే.వి.ఎస్ ఫంక్షణాల్లో నిర్వహిస్తున్న సదస్సును జయప్రదం చేయాలని మూసీ ప్రక్షాళన - గోదావరి, కృష్ణ జలాల సాధన వేదిక జిల్లా కో- కన్వీనర్ కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు. గురువారం భూదాన్ పోచంపల్లి పట్టణంలో సాధన వేదిక ఆధ్వర్యంలో వాల్ పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. పోచంపల్లి మండలం, పట్టణంకు చెందిన రైతాంగం ప్రధాన జీవన ఆధారంగా మూసీ నీళ్ల మీద ఆధారపడి రైతులు, వ్యవసాయకూలీలు, మత్స్య కార్మికులు, పాడి రైతులు, కుమ్మరి వృత్తిదారు, ఇతర వృత్తిదారులతో పాటు ప్రజలు కూడా మూసీ కాలుష్యంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. మూసీ కాలుష్యం అరికట్టాలన్న, మూసీ ప్రాంత ప్రజలను రక్షింపబడాలన్న మూసీ నీళ్లకు ప్రత్యమ్నయంగా గోదావరి, కృష్ణ జలాలను అందించడమే మార్గమని వీటి సాధన కోసమే ఈ నెల 13 వ తేదీన భూదాన్ పోచంపల్లి పట్టణంలో నిర్వహిస్తున్న సదస్సులో మూసీ ప్రాంత రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, మూసీ జల కాలుష్యాన్ని వ్యతిరేకించే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని ఈ సదస్సును జయప్రదం చేయాలని నర్సింహ కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొమటిరెడ్డి చంద్రారెడ్డి, వేదిక జిల్లా కో- కన్వీనర్ కోటా రామచంద్రారెడ్డి, మండల నాయకులు ప్రసాదం విష్ణు , ప్రసాదం గోవర్ధన్ , దుబ్బాకు జగన్ , గండు జంగయ్య , గండు మల్లయ్య, వై. సిద్ధార్థ, చంద్ర ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లను పట్టించుకునే నాథుడేడి ?

- రోడ్లను ఆక్రమించిన కంప చెట్లు
- పట్టించుకోని ఆర్ అండ్ బీ అధికారులు

నవతెలంగాణ-రామన్నపేట



గత కొన్ని రోజులుగా కురిసిన భారీ వర్షాలకు మండల కేంద్రంలోని దుబ్బాక రోడ్డు గుంతలమయంగా మారిపోయింది. అనేక మూలమలుపులు అక్కడే అనేక కంపచెట్లు రోడ్డు విరువైపుల వేపుగా పెరిగి రోడ్లను ఆక్రమించాయి. అయినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని స్థానికులు వాపోతున్నారు. తాము గుంతల రోడ్డుతో అనేక బాధలు పడుతున్నామని, ప్రమాదాల బారిన పడుతున్నామని స్థానిక ఆర్అండ్‌బి అధికారులకు వివిధ రూపాలలో వినతి పత్రాలు అందజేసినా.. తమ ఆవేదనను, ఆక్రందనను తెలియపరిచినా పట్టించుకున్న పాపాన పోవడం లేదని తెలుపుతున్నారు. రెండు రోజుల్లో మీ బాధలు తీరుస్తామని చెప్పిన ఆర్ అండ్‌బి అధికారులు పత్త లేకుండా పోయారన్నారు. ఎదురుగా ఈ వాహనం వస్తుందో లేదో కూడా తెలియకుండా వాహన చోదకులు ప్రమాదం అంచున భయాందోళనలతో ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు నిరంతరం ఈ రోడ్డుపైన ప్రయాణిస్తున్న ఈ రోడ్డు స్థితిగతులను చూడకపోవడం, పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరం. అదేవిధంగా మండలంలోని లక్ష్మాపురం, జనంపల్లి, నిధాన్ పల్లి గ్రామాలకు వెళ్లే దారిలో కూడా రోడ్లను కంప చెట్లు ఆక్రమించిన పరిస్థితి నెలకొని ఉంది. ఎవరైనా వాహన చోదకుల కష్టాలను పట్టించుకోని రోడ్లకు ఇరువైపులా ఇబ్బందికరంగా ఉన్న కంప చెట్లను తొలగించి, గుంతలను పూడ్చి మరమ్మతులు చెయ్యాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఆటో నడుపుతున్నాం: ఆటో డ్రైవర్ శ్రీను

రోడ్డు ఎలా ఉన్నా ఇల్లు గడవాలంటే నాల్గు వేళ్ళు నోట్లోకి వెళ్లాలంటే ఆటో నడపాల్సిందే. ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని నడుపుతున్నాం. రోడ్డు గుంతలే కాకుండా ఎన్నో మూలమలుపులు ఉన్నాయి. కంపచెట్లు రోడ్డు మధ్యలోకి వచ్చేస్తున్నాయి. దయచేసి అధికారులు పూర్తిస్థాయి రోడ్డు నిర్మించాలని కోరుకుంటున్నాం.

రెండు మూడు రోజుల్లో కంపచెట్ల తొలగిస్తాం:ఆర్ అండ్‌బీ డిఈ సురేందర్ రావు

నేను బదిలీపై వచ్చి కొద్దిరోజులే అయింది. కారులో వెళ్తూ రోడ్డుపైకి వచ్చిన కంపచెట్లను గమనించాను. ప్రమాదకరంగానే ఉన్నాయి. దానికి సంబంధించిన అగ్రిమెంట్ కూడా కాంట్రాక్టు చేసుకున్నారు. రేపటినుండి చిట్యాల రోడ్డులోని ప్రమాదకరంగా ఉన్న కంప చెట్లను తొలగించి, సోమవారం నుండి దుబ్బాక రోడ్డు వెంట ఉన్న కంప చెట్లను తొలగిస్తాం. గుంతలలో సిమెంట్ కల్పిన కంకర డస్ట్ పోసి తాత్కాలిక మరమ్మతులు చేసి సురక్షిత ప్రయాణానికి సిద్ధం చేస్తాం.

అజ్ఞానపు చీకట్లని తొలగించేది గురువులే

- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య
- జిల్లాలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

నవతెలంగాణ-భువనగిరి

అజ్ఞాన చీకట్లను పారదోలే ఆయుధమే విద్యఅని, సమాజంలో తల్లిదండ్రుల తర్వాత స్థానం ఉపాధ్యాయులకు ఇవ్వబడిందని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. గురువారం జిల్లా భువనగిరి పట్టణంలోని రావి భద్రారెడ్డి ఫంక్షన్ హాల్‌లో విజ్ఞాన్ ఒకేషనల్ కాలేజి వారు నిర్వహించిన ఫ్రెషర్స్ పార్టీ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన నృత్యాలు అలరించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టిన రోజు సందర్భంగా ఉపాధ్యాయుల మధ్య ఈ కార్యక్రమంలో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ ఒకేషనల్, యాజమాన్యం, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

భువనగిరి అర్బన్:

తరగతి గదిలో అజ్ఞానం అనే చీకటిని తొలగించి విజ్ఞానం అనే వెలుగులను నింపే వారే గురువులని ప్రెసిడెన్సి విద్యాసంస్థల చైర్మన్ తీగల జయలక్ష్మి అన్నారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక పట్టణ పరిధిలోని రాయగిరిలో గల సహృదయ వృద్ధాశ్రమంలో ప్రెసిడెన్సీ విద్యాసంస్థల ఉపాధ్యాయులు అందరూ కలిసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. తల్లిదండ్రులను, గురువులను గౌరవంగా చూసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ కళ్లెం మహిపాల్ రెడ్డి, ప్రెసిడెన్సీ విద్యా సంస్థల ప్రిన్సిపల్స్ జోజప్ప, వెంకటేశ్వర్లు, జోసఫ్, రాణి, సుహాసిని, ప్రియాంక, పద్మ, మాధవి, ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అలాగే.. సాధన ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిట్ట ధనాపరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జిట్టా సంగీత, పుట్ట రవి, మలిపెద్ది వెంకటరెడ్డి, స్వప్న ,భవాని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఆలేరుటౌన్:

ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఆలేరు యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో ఆలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎస్‌వి డిగ్రీ కాలేజ్ మరియు ఎస్ఆర్ జూనియర్ కాలేజ్ అధ్యాపకులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఆలేరు యూత్ కాంగ్రెస్ నాయకులు కాసుల భాస్కర్ ,అందే అఖిల్, పర్శ నరేష్, ఊత పవన్, నవీన్ పాల్గొన్నారు.

అలాగే.. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆలేరు మండల కేంద్రంలో గురువారం విఆర్ కళాశాల వద్ద, అధ్యాపకులు కమలాకర్‌ని కాలేజీ విద్యార్థులు చిత్రపటాన్ని బవుకరించి ఘనంగా సత్కరించారు.

మండలంలోని కొలనుపాక, టంగుటూరు గ్రామలతో పాటు మండలంలోని పలు గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొలను పాక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ మాట్లాడారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను షాలువ పూలమాలలతో ఘనంగా సత్కరించారు టంగుటూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలు కే రమాదేవి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యవతి, లింగేశ్వరరావు, సుకన్య, జోసోఫ్, శ్రీధర్, లక్ష్మణ్, సౌజన్య కరుణాకర్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు:

మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న టి.రమను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్లో టి.రమను ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు గ్రహీతగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమ ని మరియు విజినాను గురువారం ఘనంగా సన్మానించారు.

అలాగే.. మండల కేంద్రంలో గురువారం గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని రిటైర్ ఉపాధ్యాయులు పటేల్ సుధాకర్ రెడ్డిని పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, కౌన్సిలర్ బెతి రాములు,బహదూర్ పేట,మాజీ సర్పంచ్, కూల నరసింహులు పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ :

రాయగిరి పరిధిలోని విద్యాజ్యోతి హైస్కూల్‌లో గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ బ్రదర్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ పీటర్ థామస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



చౌటుప్పల్:

పట్టణకేంద్రంలోని గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్‌పర్సన్ బండి వీణాఅనిల్‌కుమార్‌రెడ్డి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల డైరెక్టర్ ఎస్.లక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.

బొమ్మలరామరం:

మండలంలోని పెద్ద పర్వతాపురం గ్రామంలో గల సాయిధామం సేవాశ్రమంలోని శ్రీ సాయి విద్యాధామం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమం పీఠాధిపతులు స్వామి రామానంద ప్రభుజీకి పిల్లలు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠాశాల ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | సెప్టెంబర్ 06, 2024 | www.navatelangana.com

వృద్ధాశ్రమంలో అన్నదానం



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు శాసనమండలి సభ్యులు ఆచార్య కోదండరాం పుట్టినరోజును పురస్కరించుకొని గురువారం సూర్యాపేట జన సమితి కార్యకర్తలు స్థానిక వృద్ధాశ్రమంలోఅన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్, యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, జిల్లా పార్టీ కార్యదర్శి బొడ్డు శంకర్, లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ కొంచెం చంద్రకాంత్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి గోపి, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్, ఎస్ టి సెల్ నాయకులు లీగల్ సెల్ నాయకులు మంగు నాయక్, సుమన్, జగన్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-అడ్డ గూడూరు

మండలంలోని లక్ష్మీదేవి కాల్వ గ్రామాని చెందిన పరిపాటి సైదులు, లక్ష్మిల కుమారుడు పరిపాటి వెంకటేష్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా బాధిత కుటుంబాన్ని చిగుళ్ల మహేష్, పనుమటి సతీష్, పనుమటి నరేష్‌లు హాజరై మృతుని చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుని కుటుంబానికి గ్రామానికి చెందిన తోటి స్నేహితులు ఆర్థిక సాయంగా రూ.11వేల నగదును గురువారం అందించారు. ఈ కార్యక్రమంలో చిగుళ్ళ మహేష్, బండి రమేష్, ఆకుల భిక్షం, గుంజ గణేష్, ఆకుల హరీష్, పనుమటి సతీష్, పనుమటి నరేష్, పొడిచేడు సుమన్, బొమ్మగానీ సతీష్, బండి మహేష్, పనుమటి చంటీ, బండి శ్రవణ్, చెట్టిపల్లి ప్రవీణ్, కప్పల మహేష్ పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్ బిక్ష కాదు ..విద్యార్థుల హక్కు



- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేశ్, ఖమ్మంపాటి శంకర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

స్కాలర్‌షిప్ బిక్ష కాదు అని అది విద్యార్థుల హక్కు అని ఎస్ఎఫ్ఐ జిల్లాకార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ అన్నారు. ఆ సంఘం జిల్లా కమిటీ అధ్వర్యంలో నిర్వహించిన మోటార్ సైకిల్ పోరు యాత్ర గురువారం మిర్యాలగూడకు చేరుకుంది. ఈ యాత్రకు ప్రజాసంఘ బాధ్యులు రవి నాయక్, ఎండి అంజాద్ పూలమాలలు వేసి స్వాగతం పలికారు .ఈ యాత్రను ఉద్దేశించి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు సుమారు 9 నెలలు గడుస్తున్నా గాని హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు విడుదల చేయడంలేదన్నారు. గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల్లో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మూడవ రవి నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ రూ.8250 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నిర్వహించే మోటార్ సైకిల్ యాత్రకు విద్యార్థులు మేధావులు తమవంతు సహాయం సహకారాలు అందించి యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధనమ్మ ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు ధీరవత్ శ్రీను రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ లక్ష్మణ్ నాయక్, కుర్ర సైదా, బుడిగవెంకటేష్, కోరే రమేష్, ముస్కు రవీందర్,జగన్ న్యూమాన్ ,వీరన్న నాయక్,సంపత్ సాయి, పావని, మౌనిక, స్పందన, రవి, కిరణ్ , సంపత్ నవదీప్, ప్రవీణ్, , ఇద్దిరాములు, తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి : ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ చేపట్టిన సంక్షేమ ఆస్తుల సంరక్షణ ప్రభుత్వ విద్యా పరిరక్షణ మోటార్ సైకిల్ పోరుయాత్ర వేములపల్లి మండలానికి చేరుకుంది. ఈ యాత్రకు ప్రజాసంఘాల నాయకులు రొండి శ్రీనివాస్ యాదవ్, వేములపల్లి మాజీ వైస్ఎంపీపీ, పాదూరి గోవర్ధన పూలదండలు వేసి స్వాగతం పలికారు. అనంతరంఆ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలోని కళాశాల విద్యార్థులతో



మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు మోటార్ సైకిల్ యాత్ర దృష్టికి గత రెండు నెలలుగా పడుతున్న విషయాలను తీసుకొచ్చారు. మాడుగులపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులను ,ఆదర్శ పాఠశాల విద్యార్థులను పాలకులు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. వేములపల్లి ఆదర్శ పాఠశాలలో కళాశాల హాస్టల్ వసతి కెపాసిటీ కేవలం 100 మంది మాత్రమే కానీ ఇక్కడ కొంతమంది అధికార పార్టీ నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం మాడుగులపల్లి కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులను తీసుకొచ్చి ఈ పాఠశాలలో ఉంచటంతో ఇటు కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు ,ఆదర్శ పాఠశాల విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. స్వయంగా జిల్లా కలెక్టర్ ,డీఈవో, స్థానిక ఎమ్మెల్యే, జీసీడీఓ వచ్చి విద్యార్థులకు ఎదో ఒకటి చెప్పి వెళ్లిపోతున్నారన్నారు. వెంటనే సమస్యను జఠిలం చేయకుండా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన, సిఐటీయు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ యాదవ్,కొడిరెక్క వెంకన్న,వడ్డెగాని సైదులు, మండల నాయకులు, ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య, స్పందన, పావని, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు ధీరవత్ శ్రీను నాయక్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మూడవత్ జగన్ నాయక్, కుర్ర సైదా, జిల్లా ఆఫీస్ బేరర్స్ రమాద్ లక్ష్మణ్ నాయక్, బుడిగ వెంకటేష్, కోరే రమేష్, రవీందర్, సంపత్ వీరన్న, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి: సంక్షేమ హాస్టళ్ల సంరక్షణ విద్యా రంగ పరిరక్షణకోసం ఎస్ఎఫ్ఐ చేపట్టిన మోటారు సైకిల్ పోరుయాత్ర గురువారంమాడుగులపల్లికి చేరుకుంది. ఈ యాత్రకు నాయకులు రొండి శ్రీనివాస్‌యాదవ్, వేములపల్లి మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని పూలదండలు వేసి స్వాగతం పలికారు. అనంతరం ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్‌లు కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. కార్యక్రమంలో కోడి రెక్క వెంకన్న వడ్డేగాని సైదులు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కొంచెం కావ్య స్పందన, పావని, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు ధీరావత్ శీను నాయక్, మూడవత్ జగన్,కుర్ర సైదా, జిల్లా ఆఫీస్ బేరర్స్ రమాద్ లక్ష్మణ్ నాయక్, బుడిగ వెంకటేష్, కోరే రమేష్, రవీందర్, సంపత్, వీరన్న, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల కుటుంబ సభ్యులకు ఆర్థిక భరోసా



- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్
- కలెక్టరేట్ సిబ్బంది బయోమెట్రిక్ హాజరు వివరాలను ఆకస్మికంగా తనిఖీ

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకి లేబర్ ఇన్సూరెన్స్ ద్వారా అందించే నష్ట పరిహారం కుటుంబ సభ్యులకు ఆర్థిక భరోసాన్ని కల్గిస్తుందని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం జిల్లా కార్మిక కార్యాలయంలో కోదాడ మున్సిపాలిటీలోని బాలాజీ నగర్‌కి చెందిన ఆటో డ్రైవర్ గంట అంజయ్య యాక్సిడెంట్ లో మరణించినందున వారికి లేబర్ ఇన్సూరెన్స్ ద్వారా గంట అంజయ్య భార్య రాజ్యం కి రూ.రెండు లక్షల చెక్కు, కుమారుడు రామరాజు కి రూ.1.10 లక్షల చెక్ ని, కుమార్తె మణికంఠ కి 3.0 లక్షల చెక్, మొత్తం 6.10 లక్షల రూపాయల విలువ గల 3 చెక్ లను కలెక్టర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల చట్టం పై పలు వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు కలెక్టరేట్ లోని సిబ్బంది అందరు తప్పకుండా ఉదయం, సాయంత్రం బయోమెట్రిక్ ద్వారా హాజరుని నమోదు చేసుకోవాలని, సిబ్బంది రోజు వారి హాజరు వివరాలను పరిశీలించారు. అలాగే రైతు రుణ మాఫీ పై రైతుల సందేహాలు తీర్చుటకు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ని పరిశీలించి రోజు వారి కాల్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఫోన్ చేస్తే సంబంధిత మండల వ్యవసాయ అధికారికి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ జగదీష్ కుమార్, సందీప్, విజయలక్ష్మి,అర్షద్, శ్రీనివాస్, షరీఫ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని ధర్నా

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



గుంటలు పడ్డ రోడ్లకు మరమ్మతులుచేయాలని కోరుతూ గురువారం సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో కుడకుడ రోడ్డులో గుంటలు పడ్డ రోడ్ల వద్ద ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ సంవత్సరం నుండి కుడకుడ రోడ్డు గుంతలు పడి కొత్త బస్టాండ్ దగ్గర నుండి కుడకుడ ఊరి చివరి వరకు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న రోడ్డు మొత్తం గుంతల మయమై రోడ్డుపైన ప్రయాణించే ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.. కొద్దిరోజుల క్రితం కోమటికుండకు చెందిన వ్యక్తి గుంటలో పడి వెన్నుపూసలు విరిగి చికిత్స పొందుతూ మరణించాడని ఆవేదన వ్యక్తం చేశారు.వర్షం పడినప్పుడు రోడ్లపై నీరు నిలవడం తో ఎక్కడ గుంటలు నిండి నీళ్ల ఉన్నాయో తెలియక రోడ్డుపైన ప్రయాణించే ప్రయాణికులు అనేకమందికి గాయాలు అయ్యాయని తెలిపారు. ఇప్పటికైనా మునిసిపల్ కమిషనర్, చైర్ పర్సన్ రోడ్డును పరిశీలించి గుంటలు పూడ్చుంతో పాటు సైడ్ కాలవలు నిర్మించి రోడ్డుకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ జిల్లా నాయకులు పేర్ల నాగన్న డివిజన్ నాయకులు ఎస్కే సయ్యద్ పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు చంద్రకళ, పద్మ కట్ట కల్పన, పజ్జూరి రేణుక ,పద్మ ,సురేష్, మోహన్ జయమ్మ, శ్రీరామ్, చిట్టి తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి సబ్ కలెక్టర్ కార్యాలయం సేవలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 15 రెవెన్యూ డివిజన్ కార్యాలయాలకు సబ్ కలెక్టర్ హోదా ఇచ్చిన నేపథ్యంలో నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ ను సబ్ కలెక్టరేట్ స్థాయికి పెంచుతూ ప్రభుత్వం జీవోను జూన్ నెలలో జారీ చేసింది. రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ అనంతరం మిర్యాలగూడ, నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గాలను కలిపి జిల్లా చేయాలని ప్రజలు కొన్నేండ్లుగా ఆందోళన చేశారు. అయితే జిల్లా మాత్రం ఏర్పాటు కాలేదు కానీ. రాష్ట్రంలో సుమారు 15 రెవెన్యూ డివిజన్లకు సబ్ కలెక్టర్ హోదా అధికారులను నియమించేలా జీఓ ఆర్టీ నెంబర్ 834ను జూన్ 13న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారి చేశారు. దీంతో నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ, దేవరకొండ డివిజన్‌లకు పరిపాలన సౌలభ్యానికి ఐఎఎస్ అధికారులను నియమించేందుకు అనువుగా డివిజన్ నుండి సబ్ కలెక్టరేట్ స్థాయికి పెంచారు. మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ ను 31 జనవరి 1987 నుండి 30 జూన్ 1987 వరకు సబ్ కలెక్టరేట్ స్థాయి కలిగే ఉండేదని నాడు ఐఎఎస్ అధికారి బీపీ. ఆచార్య సబ్ కలెక్టర్ గా పని చేశారని రెవెన్యూ రికార్డుల ద్వారా తెలుస్తుంది. 37 ఏండ్ల అనంతరం తిరిగి మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి సబ్ కలెక్టర్ హోదా కల్పించగా గురువారం ఐఏఎస్ అధికారి నారాయణ్ అమిత్ మాలెం పాటి సబ్ కలెక్టర్‌గా బాధ్యతలను స్వీకరించారు.

ఎమ్మెల్యే, డీఎస్పీ శుభాకాంక్షలు

ఆర్డీఓ జి.శ్రీనివాసుల నుంచి బాధ్యతలు స్వీకరించిన నారాయణ్ అమిత్ కు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్), డీఎస్పీ రాజశేఖర రాజు, డీఏఓ సాధాత్, తహసీల్దార్ హరిబాబుతో పాటు సబ్ కలెక్టర్ కార్యాలయం పరిధిలోని తహసీల్దార్లు, ఎంపీడీవోలు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు బోకెలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

డిండి ఎత్తిపోతల పథకం కు డిపిఆర్ ఆమోదించాలని సంతకాల సేకరణ

నవతెలంగాణ-మునుగోడు



డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను ఆమోదించి తగిన నిధులు కేటాయించాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమంలో చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు మాట్లాడుతూ డిండి ఎత్తిపోతల పథకంకు పర్యావరణ అనుమతులు ఇచ్చి, మునుగోడు నియోజకవర్గంలో ఉన్నటువంటి చర్లగూడెం, శివన్నగూడెం ప్రాజెక్టులు పూర్తి చేసి ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పూర్తయ్యేంతవరకు దశలవారి ఉద్యమాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు యాస రాణి శ్రీను, సాగర్ల మల్లేష్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి, గోదల యశ్వంత్ రెడ్డి, కే మల్లేష్, రేవెల్లి నరేష్ తదితరులు ఉన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



- రావులపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లింగమూర్తి

నవతెలంగాణ-తుంగతుర్తి

సీజనల్ వ్యాధుల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రావులపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లింగమూర్తి అన్నారు.గురువారం ఉన్నత వైద్యాధికారుల ఆదేశానుసారం వర్షాల కారణంగా రవాణా సౌకర్యం లేని కేశవాపురం గ్రామంలో వైద్య సౌకర్యాలకు ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలకు ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించి మాట్లాడారు.ఈ మేరకు వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు సంక్రమిస్తాయని వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించి మందుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ హెల్త్ అసిస్టెంట్ గాజుల సోమన్న ఏఎన్ఎంలు రజిత, నాగలక్ష్మి ఆశా కార్యకర్త మేరమ్మ అంగన్వాడీ టీచర్ సంగీత గ్రామ సిబ్బంది అవిలయ్య ,ఓం ప్రకాష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య కాలనీలో సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి



పట్టణకేంద్రంలోని సుందరయ్య కాలనీలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎం) జీపీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య మున్సిపల్ చైర్‌పర్సన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరయ్య కాలనీవాసులు బజార్లు బాగాలేక ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాలకు మోకాళ్ల లోతు బురదలో దిగబడుకుంటా పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సీసీ రోడ్డు, డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని అనేక దఫాలు గా అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్టైనా లేదన్నారు. వెంటనే సుందరయ్య కాలనీని పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు మట్టిపెల్లి శీను, మిట్టపల్లి లక్ష్మి,శ్రీను, మిరియాల యాదయ్య, పడమటింటి నాగేషు,నీర్మాలా యాకయ్య, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని చల్మడ గ్రామానికి చెందిన గాదపాక లావణ్యకు మాజీ మంత్రి హరీశ్‌రావు , మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సహకారంతో మంజూరైన రూ.45 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం ఆ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మునుగోడు మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్ బాధితురాలికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు వనం అశోక్, మాజీ వార్డు సభ్యులు మద్ది శంకర్, యువజన సంఘం నాయకుడు గంగనబోయిన శ్రీశైలం, గాదపాక సుధాకర్, వనం శేఖర్, గాదపాక ఎల్లయ్య, బాలరాజు, భిక్షం, శంకరయ్య, లింగయ్య, చాపల నరసింహ పాల్గొన్నారు.

రుణమాఫీ సర్వే

చండూరు :మండలంలోని ధోనిపాముల గ్రామంలో గురువారం ఇన్‌చార్జి ఏఓ భూతరాజు నాగార్జున రేషన్ కార్డు లేని కారణంగా రుణ మాఫీ కానీ వారి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ పద్మజ రైతులు పాల్గొన్నారు.

బునాదిగాని కాల్వ పూర్తి చేయాలని 10, 11న బైక్ ర్యాలీ

- కరపత్రం విడుదల చేసిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం



నవతెలంగాణ-మోత్కూర్

బునాదిగాని కాల్వ పనులను పూర్తి, చేసి గోదావరి, క్రిష్ణ జాలాలను అందించాలని కోరుతూ ఈనెల 10, 11 తేదీలలో అడ్డగూడూరు నుండి ప్రారంభమయ్యే బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని మూసీ ప్రక్షాళన- ప్రత్యామ్నాయ గోదావరి జలాల సాధన వేదిక జిల్లా కోకన్వీనర్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం, బునాదిగాని కాల్వ పనులు పూర్తిచేసి గోదావరి జలాలు అందించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10, 11 తేదీలలో నిర్వహించే బైక్ యాత్ర కరపత్రాన్ని మోత్కూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద విడుదల చేసి మాట్లాడారు. సెప్టెంబర్ 10న అడ్డగూడూరులో బైక్ ర్యాలీ ప్రారంభం అయ్యి మోత్కూర్, ఆత్మకూరు, మోటకొండూరు, వలిగొండ, భువనగిరి, బీబీనగర్ మండలలో యాత్ర తిరుగుతుందని సెప్టెంబర్11న కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తామని ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ, రైతు సంఘం నాయకులు పైళ్ల యాది రెడ్డి, టౌన్ కార్యదర్శి కూరపాటి రాములు, మెతుకు అంజయ్య, కందుకూరి నర్సింహా, గుండు లక్ష్మి, నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

నోటరీకి అప్లై చేసుకున్న ప్రతి న్యాయవాదికీ లైసెన్స్ ఇవ్వాలి

- ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకటరెడ్డి డిమాండ్



నవతెలంగాణ-భువనగిరి

ప్రభుత్వం గత పది సంవత్సరాల నుండి కొత్తగా నోటిఫికేషన్ వేయలేదని వెంటనే నోటిఫికేషన్ జారీ చేసి అప్లై చేసుకున్న ప్రతి అడ్వకేట్‌కు నోటరీ లైసెన్స్ ఇవ్వాలని ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని గురువారం ఒక్క ప్రకటనలో కోరారు. పెరుగుతున్న జనాభా, నోటరీలుగా పనిచేసిన అడ్వకేట్లు మృతి చెందడం ద్వారా ఖాళీలైనా వాటిలో యువకులైన ఏడు సంవత్సరాలు వృత్తి చేసిన న్యాయవాదికి నోటరీ లైసెన్స్ ఇవ్వాలని ఆయన కోరారు. ఇటీవల కాలంలో మూడు సంవత్సరాలు నోటరీ అడ్వకేట్ గా పనిచేసిన వారందరు తిరిగి అప్లై చేసుకున్నప్పటికి చిన్న చిన్న కారణాలతో రిజెక్ట్ చేయడం జరిగిందని ఆయన అన్నారు. జిల్లా జిల్లా కోర్టుకు నూతన భవనాన్ని వెంటనే నిర్మించాలని ఆయన అన్నారు. అలాగే జిల్లాలోని రామన్నపేట, చౌటుప్పల్, ఆలేరు, గుట్ట, కోర్టులకు నూతన భవనాన్ని నిర్మాణాలకు శంకుస్థాపన చేసి సత్వరమే పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు కుక్కదువ సోమయ్య, తడక మోహన్,పాల్వంచ జగతయ్య సహాయ కార్యదర్శి సీసా శ్రీనివాస్ బొల్లెపల్లి కుమార్ చింతల రాజశేఖర్ రెడ్డి కోశాధికారి బొడ్డు కిషన్ ఎండి నిహాల్ పాల్గొన్నారు.

'అసంఘటిత కార్మికులకు ఐడీ కార్డులు అందేలా చూడాలి'



నవతెలంగాణ-ఆలేరుటౌన్

అసంఘటిత కార్మికుల గుర్తింపు కార్డులు అందేలా చూడాలని ఇలా లేబర్ అధికారి సయ్యద్ ముయిజిని, ఐఎన్‌టియుసి యాదాద్రి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్ కోరారు. గురువారం జిల్లా లేబర్ ఆఫీసర్ సయ్యద్ మూయిజ్‌ని సన్మానించి మాట్లాడారు. ఏ రంగం వారికైతే ప్రమాదబీమా వర్తిస్తుందో, వారికి యూనియన్ తరపున బీమా ప్రీమియం చెల్లిస్తామని, మీరు అట్టి బీమా సౌకర్యము కల్పించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ ఐఎన్‌టియుసి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ సెక్రెటరీ ఇప్ప ప్రభాకర్, సీనియర్ నాయకులు గుర్రం నాగరాజు పాల్గొన్నారు.

'వినాయక విగ్రహాల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవాలి'

నవతెలంగాణ-రామన్నపేట



వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడం కోసం ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకొని ఆ దరఖాస్తు పామును వినాయక విగ్రహ మండప నిర్వాకుని ఆధార్ కార్డును జతచేసి స్థానిక పోలీస్ స్టేషన్లో అందజేయాలని స్థానిక ఎస్సై పి మల్లయ్య ఒక ప్రకటనలో సూచించారు. దరఖాస్తులు చిరునామాతో సహా ప్రతి వివరాలను నమోదు చేయాలన్నారు. అలా దరఖాస్తు చేసుకున్న మండపాలకు మండపంలోని విగ్రహాలకు రక్షణకు పోలీసుల నిఘా ఉంటుందని ఆయన తెలిపారు. https://policeportal.tspolice.gov.in వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-వలిగొండ రూరల్

వైద్యులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు ప్రజాఆరోగ్య అధికారి డాక్టర్ మనోహర్ అన్నారు. గురువారం మండలంలోని వేముల కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి రామకృష్ణతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్, ఫార్మసి, వ్యాక్సిన్ స్టోరేజ్‌ను తనిఖీచేసి, రికార్డులను పరిశీలించి మాట్లాడారు. వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలుతాయని వాటి పట్ల వైద్యులు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసిద్ధ, డాక్టర్ ఉదయ్ కిరణ్, డాక్టర్ అనూషా, అనురాధ, రమేష్, ప్రవీణ్, మరియమ్మ రేణుక, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నిధుల విడుదల పట్ల హర్షం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు త్రిఫ్ట్ పథకం కింద రూ.90 కోట్లను విడుదల చేసిన చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని నిధుల విడుదలను హర్షిస్తూ పద్మశాలి సంఘం సభ్యులు ఆలేరు మండల కేంద్రంలో గురువారం బస్టాండ్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జౌళీశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటాలకి పద్మశాలి చేనేత కార్మికులు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం పట్టణ పద్మశాలి సంఘం ఆలేరు, ప్రధాన కార్యదర్శి చిక్క శ్రవణ్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ సర్పంచ్ కందగట్ల నిర్మల నరేందర్, ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఏ ఎజాస్, ఆలేరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండ్రాజు వెంకటేశ్వర రాజు, మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, ఎమ్మెస్ విజయ్ కుమార్, ఎగ్గిడి శ్రీశైలం, నీలం వెంకటస్వామి, ముదిగొండ శ్రీకాంత్, చేనేత కార్మిక సంఘ అధ్యక్షులు గట్టు రాజు, ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీధర్, కార్యదర్శి చింతకింది వేణుగోపాల్, బోడ శ్రీశైలం, అమృతం నరసింహులు రాపోలు ప్రకాష్, సంద ఉపేందర్, ద్వారపు శివశంకర్, రాపల్లి విక్రమ్, బీర్రు లక్ష్మీపతి, పాము అనిత, చింత కింది రేణుక, భానుమతి పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ్ అభియాన్

నవతెలంగాణ -పెద్దవూర

మండలంలోని చలకుర్తి సెక్టారు పరిధిలోని చలకుర్తి గ్రామంలో 1,2,అంగన్వాడీ కేంద్రం, పడమటి పూల గూడెం గ్రామం లో ని అంగన్వాడీ కేంద్రాలలో గురువారం సూపర్ వైజర్ గౌసియాబేగం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా సూపర్ వైజర్ మాట్లాడుతూ కిషోర బాలికలు ప్రభుత్వం ఇచ్చే సలహాలు సూచనలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | సెప్టెంబర్ 06, 2024 | www.navatelangana.com

మానవత్వం చాటుకున్న లారీ ఓనర్స్



నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన సూర వెంకన్న చిన్న వయసు నుండే లారీ డ్రైవర్ గా పనిచేస్తూ లారీ అసోసియేషన్ లో అందరితో సన్నిహితంగా ఉంటూ తనదైన ముద్ర వేసుకున్న వెంకన్న అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని లారీ ఓనర్ల అసోసియేషన్ అధ్యక్షుడు గాదపాక అంజయ్య అన్నారు. గురువారం లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 31 వేల ఆర్థిక సహాయాన్ని వెంకన్న కుటుంబానికి అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో యరసాని సైదులు, చాపల శ్రీను,బోయపల్లి శ్రీకాంత్, దొమ్మాటి చెన్నయ్య, దొమ్మాటి నగేష్, వనం రవి, బేరి నాదేశం, రెడ్డి మల్ల రామ్ శంకర్ తదితరులు ఉన్నారు.

చౌటుప్పల్ విద్యాసంస్థల్లో గురుపూజోత్సవ వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని విద్యాసంస్థల్లో గురువారం గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణకేంద్రంలోని చందన పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాధాకృష్ణన్ ఉపాధ్యాయునిగా ఎన్నో సేవలు అందించారని తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు స్వప్న, పద్మ, గీత, రేణుక, జగదీశ్వరి, అర్చన, కవిత, దీప, శ్రీలత, రమ, లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్ద మజీద్ నిధులు రూ.50 లక్షలు ఎక్కడ..?

- ఏడాదిన్నర గా ప్రారంభం కాని పెద్ద మజీద్ పనులు
- చేతులు ఎత్తేసిన కాంట్రాక్టర్
- 450 ఏళ్ల పెద్ద మజీద్ పునర్నిర్మాణం ప్రశ్నార్థకం
- పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు
- ఇబ్బందులు పడుతున్న నమాజీలు
- వెంటనే పనులు ప్రాంభించాలి :ముస్లిం సంఘాలు

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లా కేంద్రంలో ఉన్న 450 ఏండ్ల చరిత్రాత్మక పెద్ద మజీద్ పునర్నిర్మాణం కోసం గత ప్రభుత్వం నుంచి రూ.50 లక్షల నిధులు మంజూరయ్యాయి. కానీ ఏడాదిన్నర దాటి పోయినప్పటికీ పనులు ఇంకా ప్రారంభం కాలేదు. ఈ ఆలస్యం వల్ల ముస్లింలు నమాజ్ సమయంలో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దీంతో మసీద్ అభివృద్ధికి మంజూరైన 50 లక్షల నిధులు ఎక్కడకి వెళ్ళాయి అన్నది ఇప్పటికీ ప్రశ్నార్థకంగా మారింది. అయితే నేటికీ ఏ అభివృద్ధి పనులు ప్రారంభం కాలేదు. ఈ నిధులు ఎక్కడ వినియోగించబడ్డాయి? పనులు ఎందుకు ఆలస్యం అవుతున్నాయి?లాంటి అనేక అనుమానాలు, ప్రశ్నలు ముస్లిం వర్గాల్లో తలెత్తుతున్నాయి. పునర్నిర్మాణం ఆలస్యమవడంతో,నమాజ్ సమయంలో ముస్లింలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం అసంపూర్తిగా ఉన్న మసీదులో కోతులు, పిల్లులు, కుక్కలు ప్రతీ రోజు నమాజ్ సమయంలో సంచరించడం సాధారణంగా మారింది.ఇవి ప్రార్థనకారులకు మరింత ఇబ్బంది కలిగిస్తున్నాయి.ముస్లింలకు అభివృద్ధి పనులు త్వరితగతిన జరుగుతాయని ఎంతో ఆశాజనకంగా ఎదురు చూశారు.ఈ క్రమంలో పనులు ఆలస్యమైనప్పటికీ, త్వరలోనే ప్రారంభమవుతాయని భావించారు. కానీ ఈ నిరీక్షణ నిరాశగా మారింది. మసీద్ పరిసరాలు అలాగే ఉండిపోవడం, నిధులు వెచ్చించబడని అంశాలు వారికి నిరుత్సాహానికి గురిచేస్తున్నాయి.

నిధుల వినియోగం - వాస్తవాలు ఏంటి?..

ముఖ్యమంత్రి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద మహిళా భవన్ నిర్మాణం కోసం మంజూరైన కోటి రూపాయల జీవో ను రద్దు చేసి 2022 డిసెంబ్ 28న ఆ నిధులను మజీద్ బ్యాలెన్స్ పనికి రూ 50 లక్షలు, బ్రాహ్మణ సదన్ కు రూ 50 లక్షలు కేటాయిస్తూ జీవో జారీ చేశారు. జీవో జారీ అయి ఇప్పటివరకు ఒక సంవత్సరానికి 9 నెలలు పూర్తయ్యాయి.కాగా ఇందులో 50.00 లక్షలతో బ్రాహ్మణ సదన్ భవన్ నిర్మాణం పూర్తి అయి ప్రారంభం కూడా అయింది. కానీ పెద్ద మజీద్ పనులు మాత్రం నేటికి ప్రారంభానికి నోచుకోలేదు. మరి ఈ క్రమంలో నిదులు ఏమైనాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకేసారి రెండింటికి కోటి రూపాయలు మంజూరైన తర్వాత ఒక నిర్మాణం పూర్తి చేసి మజీద్ పనులు నిలిపివేసిన ఆర్.అండ్.బి అధికారులు దీనిపై మినవేశాలు లెక్కిస్తున్నారు. అదేవిధంగా పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ చేతులు ఎత్తేసినట్లు తెలుస్తోంది. పనులు పూర్తి చేయమని మజీద్ కు చెందిన నమాజీలు పలుమార్లు ఆర్.అండ్.బి అధికారులకు కాంట్రాక్టర్ కు ఫోన్లు చేయడం విజ్ఞప్తులు చేసిన ఫలితం లేకుండా పోయింది. ఇక కాంట్రాక్టర్ మాత్రం ఫోన్ ఎత్తని పరిస్థితి నెలకొంది.గత ఆరు నెలల క్రితం ఆర్.అండ్.బి కి చెందిన యస్.ఈ, డి.ఈ,ఏ.ఈ,జె.ఈ లు మజీద్ ను సందర్శించి నిర్మాణ పనులను ముమ్మరంగా చేస్తామని హామీ ఇచ్చారు. కానీ పనుల్లో మాత్రం పురోగతి లేదు.

ముస్లింల ఇబ్బందులు...

మసీదు పునర్నిర్మాణం ఆలస్యం కావడం వల్ల ముస్లింలు ప్రతి రోజు నమాజ్ సమయంలో ఇబ్బందులు పడుతున్నారు. మసీదు అసంపూర్తిగా ఉండటం, వర్షకాలంలో నీరు వంటి సమస్యలు వారిని ఇబ్బందుల్లోకి నెడుతున్నాయి. నిధులు మంజూరైనప్పటికీ, పనులు ప్రారంభం కాకపోవడం విశ్వాసం కోల్పోవడానికి దారితీస్తోంది. అసంపూర్తిగా ఉన్న మసీదులోకి నమాజు చేస్తున్న సమయంలో కోతులు, పిల్లులు, కుక్కలు ప్రతీ రోజు సంచరించడం సాధారణంగా మారిందని నమాజీలు పేర్కొంటున్నారు.ఇవి తమకు ఇబ్బంది కరంగా మారాయని ప్రార్థనకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మరమ్మత్తులు జరగకపోవడంతో, అక్కడి విస్తీర్ణం పరిమితమైపోయింది. జుమ్మా నమాజ్ వంటి ముఖ్య ప్రార్థనల సమయంలో పెద్ద సంఖ్యలో ముస్లింలు నమాజ్ చేయడానికి వచ్చినప్పుడు ప్రార్థన సమయంలో పలు ఇబ్బందులు పడుతున్నారు. మంజూరైన నిధుల వినియోగం ఇప్పటికీ ప్రశ్నార్థకంగా మారడంతో పాటు నమాజ్ సమయంలో తలెత్తుతున్న ఇబ్బందులతో ఆ ప్రాంత ముస్లింలు సతమతమవుతున్నారు.కరెంటు లైన్ల పరిస్థితి సరిగా లేకపోవడం వల్ల, అక్కడి భద్రతా పరిస్థితులు కూడా తక్కువగా మారాయి. పిల్లలు, వృద్ధులు వంటి ప్రార్థనకారులు ఈ అసంపూర్తి భవనంలో భయాందోళనతో ప్రార్థన చేస్తున్నారని సమాచారం. మసీదు బయట ఉన్న జనసామాన్యంలో కూడా భద్రతా విషయాలపై చర్చలు జరుగుతున్నాయి.

చారిత్రాత్మక వారసత్వం - అపహాస్యం..

పెద్ద మజీద్ చారిత్రాత్మక కట్టడం మాత్రమే కాకుండా, స్థానిక ముస్లింలకు ఆధ్యాత్మిక కేంద్రం కూడా. ఈ కట్టడం కోసం ప్రత్యేకంగా 50 లక్షలు మంజూరయ్యాయి. అధికారులు, సంబంధిత డిపార్ట్మెంట్లు తమ నిఘా లోపాలను సరిదిద్దాల్సిన అవసరం ఉంది. పునర్నిర్మాణం ఆలస్యం కావడం వల్ల ఏర్పడిన ఇబ్బందులకు ప్రభుత్వం స్పందించి త్వరగా పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది.కానీ, పనుల ప్రారంభం కాని పరిస్థితి ఈ చారిత్రాత్మక వారసత్వానికి అపహాస్యం గా మారుతోంది.ప్రభుత్వం ఈ పనులను సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. పనులు ఆలస్యమవడానికి గల కారణాలు తెలియజేయడం, నిధుల ఉపయోగంపై అధికారులు స్పందించాలని ముస్లిం సంఘాలు కోరుతున్నాయి.

ఆలస్యంపై ఆందోళన..

ముస్లింలు తమ ప్రార్థనలను సుఖశాంతులతో చేయలేకపోతున్నారని, ప్రభుత్వం ఆలస్యం లేకుండా తక్షణమే పునర్నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరుతున్నారు. పునర్నిర్మాణం ఆలస్యమవుతోందని స్థానిక ముస్లింలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిరంతరం వచ్చే వర్షాలతో పురాతన మసీదును మరింత దెబ్బతీస్తున్న ఈ పరిస్థితిని అధికారులు వేగంగా పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. నిధులు కేటాయించి ఏడాదిన్నర అయినా పనులు ప్రారంభం కాని ఈ దురవస్థ ప్రభుత్వ పరిహాసంగా మారిందని అంటున్నారు.

తక్షణ చర్యలు అవసరం.. ముస్లిం సంఘాలు..

పెద్ద మజీద్ పునర్నిర్మాణం సమస్యకు త్వరితగతిన పరిష్కారం లభించాలి. అవసరమైతే కాంట్రాక్టర్ ను మార్చి ఇతరులకు కాంట్రాక్ట్ అప్పజెప్పాలని మసీదు నమాజీలు అభిప్రాయాన్నివ్యక్తపరుస్తున్నారు.ఆధ్యాత్మిక అవసరాలను గుర్తించి, మసీదు మరమ్మత్తులకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఆరోగ్యం, భద్రత, ఆధ్యాత్మికత అన్నీ కాపాడటానికి అవసరమైన చర్యలు తీసుకోకపోతే ఈ సమస్యపై మరింత పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ముస్లిం సంఘాలు హెచ్చరిస్తున్నారు.450 ఏళ్ల చరిత్ర కలిగిన పెద్ద మజీద్ పునర్నిర్మాణం త్వరగా ప్రారంభమైతే చరిత్రాత్మక వారసత్వానికి గౌరవం ఉంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఎంపీడీవోకు అభినందన సన్మానం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉత్తమ ఎంపిడివోగా స్వాతంత్ర్య దినోత్సవమున అవార్డు స్వీకరించిన యాదగిరి గుట్ట ఎంపిడివో కె.నవీన్ కుమార్‌ని ప్రభుత్వ విప్, ఆలేరు నియోజకవర్గ శాసన సభ్యులు బీర్ల ఐలయ్య అభినందించి, సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో యాదగిరి గుట్ట మాజీ ఎంపీపీ శ్రీ చీర శ్రీశైలం, ఆలేరు మాజీ ఎంపీపీ గందమల్ల అశోక్, సైదాపూరు మాజీ ఉపసర్పంచ్ దుంబాల వెంకటరెడ్డి, కానుగ బాలరాజుగౌడ్ పాల్గొన్నారు.

గవర్నర్‌ని కలిసిన గూడూరు నారాయణరెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవుని బీజేపీ రాష్ట్ర నాయకులు, సినీ నిర్మాత గూడూరు నారాయణరెడ్డి హైదరాబాదులో రాజ్ భవన్ వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. పూలబొకే అందజేసి గవర్నర్కు శుభాకాంక్షలు తెలియజేశారు. సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవ వేడుకలు, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నరని, రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా రజాకార్ సినిమా గురించి గవర్నర్, నారాయణ రెడ్డి మధ్య చర్చకు రాగ వారం రోజుల లోపు కలిసి రజాకార్ సినిమా చూద్దాం అని గవర్నర్ జిష్ణు దేవ్, నారాయణ రెడ్డికి చెప్పినట్లు తెలిపారు.

లిటిల్ సోల్జర్స్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నకిరేకల్

20 రోజుల క్రితం భర్త భార్యని చంపడంతో వారికున్న ముగ్గురు చిన్నారులు అనాథలయ్యారు. ఆ పిల్లలు అమ్మమ్మ గ్రామమైన మండలంలోని కడపర్తి లో ఉంటున్నారు. వారు నిరుపేద కుటుంబానికి చెందినవారుగా తెలుసుకొని నకిరేకల్ లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోగురువారం నాలుగు నెలలకు సరిపడా బియ్యం, నిత్యవసరాలతో పాటు రూ. పదివేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్ , కర్నాటి నరేష్ , నరేందర్, శ్రీకాంత్ , హరిప్రసాద్ వెంకటరత్నం, వెంకన్న ఉమ పాల్గొన్నారు.

అంగన్వాడీలో పోషణ అభియాన్

నవతెలంగాణ-తుర్కపల్లి

మండలంలోని తిరుమలాపూర్ గ్రామములో పోషణ మాసం సందర్భంగా వివిధ కార్యక్రమంలో భాగంగా బుధవారం సూపర్ వైజర్ విజయరాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా గ్రామ ఆరోగ్య పోషణ దినము నిర్వహించారు. గ్రామములో గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లులకు,పోషకాహారం, బాల్యాభివృద్ధి, పరిశుభ్రతపై అవగహన కల్పించారు. అనంతరం పిల్లల బరువులను చూశారు.సిజనల్ వ్యాధిలపైన పరిశుభ్రత పాటించాలని దోమతెరలు వాడాలని అందరికీ అవగహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఆరే అనిత, తునికి సునీత,గర్భిణీలు, బాలింతలు, పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిర్యాలగూడ



మండలంలోని ఆలగడప సుబ్బారెడ్డి గూడెం రాయల్ పాలెం బాధలపురం లక్ష్మం పురం వెంకట్రాద్రిపాలెం, బాధలపురం, కిష్టపురం, గూడూరు కొత్తగూడెం హట్య తండా తుంగపాడు గ్రామాలకు చెందిన వారికిసీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, మాజీ ఎంపీపీ జిందా , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శంకర్ రెడ్డి, సుబ్బారెడ్డి ,గూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు తిప్పన రవీందర్ రెడ్డి ,మంద సైదులు, గుండ్రెడ్డి బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ ప్రజావాణిని సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-నకిరేకల్

గ్రామ ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఎస్. కిరణ్ కుమార్, ఎంపీడీవో చంద్రశేఖర్ కోరారు. గురువారం మండలంలోని మోదినిగూడెం, మర్రూరు గ్రామాలలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను ప్రజావాణి ద్వారా విన్నవించినట్లయితే పరిష్కారం లభిస్తుందన్నారు. అకాల వర్షాల వల్ల వీధులన్నీ బురదమయంగా మారాయని, దోమలు, ఈగలు స్వైర విహారం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ కార్యదర్శులను ఆదేశించారు. వారి వెంట అంగన్వాడీ టీచర్లు, స్థానికులు ఉన్నారు.

6న గుండ్రాంపల్లికి తమ్మినేని వీరభద్రం రాక

నవతెలంగాణ-చిట్యాల

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా ఈ నెల 6వ తేదీ ఉదయం 8 గంటలకు గుండ్రాంపల్లి గ్రామంలో అమరవీరుల స్తూపం వద్ద నుండి సీపీఐ(ఎం) శౌర్య యాత్ర ప్రారంభించబడుతుందని, ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీర్భభద్రం హాజరుకానున్నట్టు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్టా నగేష్ అవిశెట్టి శంకరయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా నేతలు, ప్రజానాట్యమండలి కళాకారులు హాజరుకానున్నట్టు తెలిపారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

నకిరేకల్ :వినాయక చవితి సందర్భంగా పట్టణంలోని తాటికల్ రోడ్డులో పర్యావరణ పరిరక్షణలో భాగంగా గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అశోక్,రాము, లక్ష్మణ్, శ్రవణ్,నవీన్, పెద్దులు, వెంకటేశ్వర్లు, శ్రీరాములు, వెంకన్న, దైద సురేష్, వంటేపాక యాదగిరి, పందిరి సతీష్, నర్సింగ్ మహేష్, వంటేపాక నక్షత్, దాసరి రాము, యనమల్ల సాయి పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) గ్రామ కమిటీ ఎన్నిక


వేములపల్లి:మండలంలోని మొల్కపట్నం గ్రామంలో గురువారం నిర్వహించినసీపీఐ(ఎం) గ్రామశాఖ సభలో కమిటీని ఎన్నుకున్నారు. గ్రామశాఖ కార్యదర్శిగా రెమిడీల బిక్షంను ఏగ్రీవంగా ఎన్నుకున్నారు. సీనియర్ నాయకులు నమ్మెజు శ్రీశైల చారి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి హాజరయ్యారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నవ తెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మండలంలోని చీమల కొండూరు గ్రామానికి చెందిన తివారి సోను ప్రసాద్‌కు రెండు లక్షల 50వేల చెక్కు మంజూరు కాగా.. గురువారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ లబ్ధిదారులకు అందజేశారు. అదే గ్రామానికి చెందిన పల్లెర్ల ఐలమ్మకు మంజూరైన 1,30,000 చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ జీలుగు సతీష్ పవన్, కాంగ్రెస్ నాయకులు నరాల వెంకటస్వామి యాదవ్, ఫకీర్ కొండల్ రెడ్డి, పోత్నాక్ ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్, మంగ ప్రవీణ్‌లు పాల్గొన్నారు .

చెరువును పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి పెద్ద చెరువు అలుగులో బోర్లు వేసి ఆక్రమించిన విషయంపై మంగళవారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్‌కు కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్ సమక్షంలో చెరువుక్రింది రైతులు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం ఇరిగేషన్ శాఖ అధికారి ,ల్యాండ్ సర్వేర్ అధికారి ఆర్ఐఓ లు అలుగును, పరిసర ప్రాంతాలను పరిశీలించి విచారణ చేశారు.

వెంకటరమణ టాటా మోటార్స్ షోరూంను ప్రారంభించిన మంత్రి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



మున్సిపాలిటీ పరిధిలోని చర్లపల్లిలో వెంకటరమణ టాటా మోటార్స్ షోరూం ప్రారంభోత్సవానికి విచ్చేసిన రోడ్డు ,భవనాల మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి అనంతరం నూతన కారును ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో నల్గొండ ఎంపీ కుందూర్ రఘువీర్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, టాటా మోటార్స్ చైర్మన్ రాజేంద్రప్రసాద్, తన సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

సీఐ శ్రీను నాయక్

నవతెలంగాణ-తుంగతుర్తి



వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి అని సీఐ శ్రీను నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ విగ్రహాల ఏర్పాటు సమయంలో, విగ్రహాల నిమజ్జనం సమయాలలో అనుమతితోపాటు పోలీసులు సూచించిన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రతి విగ్రహానికి పోలీస్ వారి నుండి తప్పనిసరిగా పర్మిషన్ తీసుకొని ఉండాలని మండపం రోడ్డుకి అడ్డంగా పెట్టి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించవద్దని సూచించారు. కరెంటు ల్యాండ్ ఓనర్ అనుమతులు ఉండాలని సూచించారు.మండపాల వద్ద స్పీకర్లు ఉదయం 5:30 నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే పెట్టాలని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు. పోటీతత్వంతో ఉత్సవాలు జరపకూడదని సోదర భావంతో కలిసిమెలిసి పండుగలు జరుపుకోవాలన్నారు. డీజేలు బాణసంచా పూర్తిగా నిషేధమని తెలిపారు. నిమజ్జనం సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

తెలంగాణ రాష్ట్రంలో వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

నవతెలంగాణ-క్లాక్ టవర్



వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఐలమల్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానికంగా ఆ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బొంత వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో వడ్డెర్లు ఆర్థికంగా, అక్షరాస్యతపరంగా అత్యంత వెనుకబడి ఉన్నారన్నారు. కాబట్టి వెంటనే ఎస్టీ జాబితాలో పొందుపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సతీష్, రమేశ్, గాలయ్య, ఈరయ్య,దుర్గయ్య, నవీను, తిరుమలేశ్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుల పంపిణీ

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , కమిషనర్ వీరేందర్‌లు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకై అందరూ మట్టి గణపతులనే ప్రతిష్ఠించాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారుచేసిన విగ్రహాలు వాడటం వల్ల పర్యావరణం కలుషితం అవుతుందని అందువల్ల ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణ సమతుల్యతకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోషణ మాసంలో చేసే కార్యక్రమాలపై అవగాహన

నవతెలంగాణ-అడ్డగూడూరు

పోషణ మాసం సందర్భంగా పి.హెచ్.సిలో మెడికల్ ఆఫీసర్, సిడిపిఓ హాజరై ఆశాలకు, ఏఎన్ఎంలకు తక్కువ బరువున్న పిల్లల గురించి మరియు పోషణ మాసంలో చేసే కార్యక్రమాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. మరియు గర్భిణి గృహ సందర్శనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిడిపిఓ జ్యోష్న, మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్,హెల్త్ సూపర్ వైజర్,ఐసీడీఎస్ సూపర్ వైజర్, పి హెచ్ హెన్, ఏఎన్ఎంఎస్, ఆశలు హాజరు అయినారు.

పార్థీవ దేహానికి ఎమ్మెల్యే నివాళులు, పరామర్శ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

మండలంలోని మల్లాపూరంలో గురువారం గడసంతల నరసింహులు అనారోగ్యంతో మృతిచెందగా ఆయన మృతదేహానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నివాళులర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కానుగూ బాలరాజ్ గౌడ్, దుంబాల వెంకటరెడ్డి గ్రామస్తులుపాల్గొన్నారు.

గణేశుని మండపాలకు అనుమతి తప్పనిసరి

నవతెలంగాణ-తిరుమలగిరి

గణేశుని మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై వి.సురేష్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కరెంటు కనెక్షన్ కోసం డిడి తీయాలన్నారు. మండపాలతో రోడ్డు మొత్తం బ్లాక్ చేయవద్దని సూచించారు. ఎలాంటి ప్రమాదకర సంఘటన లేదా గొడవలు జరిగిన పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

నాంపల్లి: గణేశ్‌విగ్రహాల ప్రతిష్ఠకు పోలీస్ వారి నుండి తప్పనిసరిగా పర్మిషన్ తీసుకావాలని, సబ్ ఇన్‌స్పెక్టర్ శోభన్‌బాబు తెలిపారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గణేశ్ విగ్రహాల ఏర్పాటు, నిర్వహణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి నిర్వాహకులతో సమావేశంలో మాట్లాడారు.